Reg. No. 1118. 315872

విడిపత్రిక అణాన్నర

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. ANDHRA PATRIKA, MADRAS. Wednesday, 15-12-1943 No. 215

భారతీయులు ఏకం కావాలి మతవిభేదాలు తొలిగేమార్గం

జయపూరు మన్య ప్రాంతాలలో బంగాళాదుంపల పంట

కొన్ని లక్షల ఎకరాలలో సాగు చేయుటకు ఏర్పాటులు

(మా ప్రత్యేకవిలేఖరి)

బెజవాడ, డిశంబరు 14 —

జయపూరు సంస్థానమునందు ఇండియా ప్రభుత్వము బంగాళాదుంపలను పండించుటకు 50 లక్షల రూపాయలకు మంజూరు చేసి యున్నారు. జయపూరు నందున్న మన్య ప్రాంతములందు బంగాళాదుంపలను పండించుటకు కావలసిన వాతావరణము, అచ్చటి పీఠభూములలో కలదు. ఈ దుంపలు పండుటకు సుమారు మూడువేల ఆడుగుల పైనగల ఉన్నతప్రదేశములు కావలెను.

ఇండియాలో ఉదకమండలము తరువాత బంగాళాదుంపలు పండించుట కనువగు ప్రదేశము జయపూరు మన్యము చాలా మంచిదని ప్రభుత్వము వారు నిశ్చయించిరి.

వచ్చేసంవత్సరము జులైనుండి ఈ వ్యవసాయము సాగించుటకు యేర్పాట్లు చేయుచున్నారు.

సుమారు కొన్నిలక్షల యెకరములు సాగు చేయు అంచనాలు చేయబడినవి.

బొంబయి మేయరు హితవు

బొంబాయి, డిశంబరు 14 —

బొంబయి మాజీషెరీఫ్ బెయిలుగారు నేరుతాతా గ్రాడ్యుయేటు స్కూలులో 'మత విభేదములను తొలగించుటకు మార్గము' అనువిషయమై ఉపన్యసించెను. సభాధ్యక్షుడు బొంబాయి మేయరు మహాసానీ గారు సాంఘికసమస్యా పరిష్కారమునకై ఈ క్రింది సూచనలు గావించిరి —

'మతవిభేదములకు సంబంధించిన సమస్య కేవలము హిందూ మహమ్మదీయ సమస్య మాత్రము కాదు కాంగ్రెసు లీగు ఒడంబడికవల్ల ఈసమస్య పరిష్కారము కాదు కాంగ్రెసు లీగు ఒడంబడికవల్ల ఈ సమస్య పరిష్కారమగునని నమ్మించువారి ప్రయత్నములు వ్యర్థములే మాత్రము గాక యితరులను తప్పుదోవల బెట్టును ఇక్కడకు మన దేశస్వాతంత్ర్యమునకై భారతీయులందరు ఏకముగుట అవసరము మతసిద్ధాంతము నాధారము చేసికొని కాగితముమీద వ్రాసికొను ఒడంబడికలవల్ల భారతదేశము గమ్యస్థానము చేరదు అందరము భారతీయులము అను లక్ష్య మేర్పడవలసినచో తాము హిందువులు, మహమ్మదీయులు, సిక్కులు, పార్సీలు అను ప్రత్యేకత పోవలెను. ఈ ప్రత్యేకత పోయి అందరు భారతీయులనుభావము దేర్పడినగాని సాంఘిక సమస్య యెన్నటికిని పరిష్కారము కాగు.

బెయిగ గారి సూచనలు

తమ ఉపన్యాసములో బెయిలుగారు రిట్టు చెప్పిరి —

వాస్తవిక దృష్టితో యావద్భారత మత సమస్య యనునది లేనేలేదు వివిధరాష్ట్రములలో స్థితిగతులు ఛిన్నముగా నున్నవి బెంగాలులో నిది ఆర్థికసమస్య పంజాబులో మూడుపార్టీలవారుసంఘర్షణపడుచున్నారు బొంబాయి, మద్రాసు, సరిహద్దురాష్ట్రములలో మైనారిటీలవారు బహుస్వల్పముగా నుండుటచే నిజముగా మతసమస్యయే లేదు ఈ సమస్యను పరిష్కరింపజాలనందుకు బాధ్యతను బ్రిటిషువారిపై బెట్టుట న్యాయము కాదు రోగమునకు చికిత్స చేయుటకంటె రోగలక్షణములకు చికిత్సచేయ ప్రయత్నించుట సరియైనపద్ధతి ఈ చికిత్సలో ఈక్రింది పద్ధతుల నవలంబింపవలెను దేశములో అర్థికాభివృద్ధి కలిగింపవలెను రాజకీయరంగములో సంయుక్తనియోజకవర్గము లేర్పరుపవలెను ఎవిధ మతములవారి లోను, కులములవారి లోను అంతర్వర్ణ వివాహములను ప్రోత్సహింపవలెను రోమన్ లిపిలో జాతీయభాష నేర్పరుపవలెను కాంగ్రెసువారు లీగువారు ఒడంబడిక లుచేసికొనుటవల్ల ఈ సమస్య యెంతమాత్రము పరిష్కారము కాదు.

గుంటూరులో పొగాకు పరిశోధనలు

రాజమండ్రిలోకూడ పరిశోధనాలయం స్థాపింపబడును

గుంటూరునందున్న పొగాకుపరిశోధనశాలను, ఇండియాప్రభుత్వమువారు ఇండియా కంతటికి కేంద్ర పరిశోధనాలయముగా మార్చుచున్నారు. రకరకముగ పొగాకును యిష్టపడు ప్రజలు వాడుచున్నారు పొగాకులలోకూడ చాలా రకములున్నవి అరకములు సిద్ధముగా నుండునట్లున్న కొద్దివారికి అవి బాగా పుపయోగపడుచున్నవి, రైతులు ఎక్కువ సౌకర్యంగ పండించేందుకు మార్గము లన్వేషించుచూ పరిశోధనము జరుగుచున్నవి ఇండియా యందంతటను, 18 పొగాకు పరిశోధనశాలలను ప్రభుత్వమువారు నిర్మింపనున్నారు మన రాజధానిలో గుంటూరుగాక మరి నాలుగుచోట్ల పరిశోధనాలయములు స్థాపింపనున్నారు రాజమండ్రిలో నొకటి స్థాపితమైనదని దీనికొరకు 10 లక్షల రూపాయలు ప్రభుత్వమువారు మంజూరు చేసియున్నారు గుంటూరు కేంద్రమునందు సిగరెట్టు, హుక్కా, నశ్యము, నములుడు పొగాకురకముల విషయమై పరిశోధనలు జరుగుచున్నవి డా॥ బి. వి. నాగారు (యిండియా ప్రభుత్వపు వ్యవసాయ పరిశోధన కేంద్ర డైరెక్టరు) మొన్న గుంటూరుపోయి అక్కడ జరుగుచున్న పరిశోధనలను తనిఖీచేసిరి

గుంటూరు స్త్రీలకళాశాలకు రాజప్రతినిధి అభినందనము

గుంటూరు, డిశంబరు 14 —

ఇండియా వైస్రాయి కార్యదర్శి వైస్రాయిగారి క్యాంపునుండి పంపిన టెలిగ్రాము ప్రభువుగారి ఈ క్రింది సందేశము రా॥ బి॥ తెల్లాకుల బాలయ్యగారికి నిన్న చేరినది

"మీ స్త్రీలకళాశాలకు నా అభినందనములు మీయభ్యుదయమునకు గాక"

జపానువారితో రాజీమాటకల్లా

ఆసాం విమానాశ్రయంపై శత్రు విమానదాడి

7 జపాను విమానాలు నష్టమయ్యెను

ఆస్తిప్రాణనష్టాలు అత్యల్పం

న్యూఢిల్లీ, డిశంబరు 14:—

డిసెంబరు 18 వ తేదీని జపానుబాంబర్లు లోకాటవిమానాల సహాయ్యతో వచ్చి ఈశాన్య ఆసాములో ఒక అమెరికను విమానాశ్రయంపై దాడి జరిపిన వని ఒక పత్రికా ప్రకటన తెలుపుచున్నది. ఆస్తి ప్రాణనష్టాలు అత్యల్పమని తెలుస్తున్నది. రెండు జపాను బాంబర్లు 5 పోరాటవిమానాలు నిమ్మళ్ళగా ధ్వంసం గావింపబడెను.

కలకత్తాదాడిలో 384 చావులు

కలకత్తా, డిశంబరు 14:—

డిశంబరు 5 వ తేదీ కలకత్తాపై జరిగిన శత్రు విమానదాడిఫలితంగా ఆయాస్థలాలలోను, ఆసుపత్రులలోను నశించిపోయినవారి మొత్తం సంఖ్య 384 అని కలకత్తా కార్పొరేషను లెక్కలవల్ల తెలుస్తున్నది.

టెహరాన్ చర్చలవల్ల యుద్ధం త్వరలో ముగుస్తుంది

కామన్సులో ఈడెన్ మంత్రి ప్రసంగము

వెస్టమినస్టర్, డిసెంబర్ 14:—

టెహరాన్ చర్చలఫలితంగా యుద్ధకాల పరిమితి సంక్షిప్తం అవుతుందనీ, జపానుతో రాజీపరాలకు దిగడం అసంభవమనీ ఈడెన్ మంత్రి నేడు కామన్సుసభలో యుద్ధచర్చ ఆరంభంలో ఉపన్యసించాడు.

ఆయన చర్చలను ఈవిధంగా వివరించాడు: "కైయిరో, టెహరానులలో జర్మనీపై పైగొనదగిన మిలిటరిచర్యల ప్రస్తావన జరిగింది. ఇదివర కెన్నడు జరుగనిరీతిని చర్చ సంపూర్ణమై, వివిధ రాజ్యములు, పరిపూర్ణమైన ఏకీభావమునకు వచ్చినవి."

చాంగ్ దంపతులకు జోహారులు

"నేను కైయిరో వెళ్లేటప్పటికే అమరజీవి భాగ్యవిధాత చాంగ్-కై-షేక్, ప్రతిభావంతురాలైన ఆయన సతీమణి ఇద్దరు చర్చిల్ ప్రధానితో సంభాషిస్తూవుండినారు. అడ్మిరల్ లూంటోబాటెన్, నేను, చాంగ్ దంపతులు, చర్చిల్ ప్రధాని కొన్ని గంటల నేపు రహస్యంగా యుద్ధవ్యూహములను చర్చించినాము. ఆనాటి మా ఈ సమావేశం చిరస్మరణీయమైనది.

"చాంగ్-కై-షేక్ పైకి నవ్వుచే గాని లోన గట్టి ఉక్కుమని మనుకోండి. ఆయన భార్య బహు తెలివైనది. భావములకు అర్థంతీసి చెప్పడంలో, ఒకరి అభిప్రాయములను ఒకరికి బోధపరచడంలో ఆమెది అందవేసిన చేయి. ప్రాచ్యపద్ధతి ఖండాలలో అపూర్వమైన ఆవిడ అనుభవములు, చక్కని సలహాలు సభను రంజిల్లజేసినవి.

జపానుతో రాజీ మరొక యుద్ధానికి దారి

"జపాను దురాక్రమణ వ్యవహారాన్ని అంతరింపజేయవలెనని మిత్రరాజ్యత్రయం నిర్ణయించింది. తమకు ప్రాదేశికవాంఛలేదని స్పష్టీకరించింది. జపానుకు ఆధీనమైన దేశములకు విముక్తిని వాగ్దానం చేసింది. కొరియా తిరిగి స్వతంత్రశాసనదని నిస్సందేహంగా ప్రకటించింది.

'జర్మనీతో పని ముగిసిన పిదప జపానుతో రాజీపడడం మూడవ మహాసంగ్రామానికి రాచబాటవుతుందని పర్యవసానము ఎట్లగునో తెలియవలెను. పెరల్ హార్బరు ఉదంతానికి ముందే అమెరికాపై జపాను దబ్బతీస్తే, ఇంగ్లండు జపానుపై వైరం సాధిస్తుందని స్పష్టీకరింపజడినది.

"జపానును కొరియా జరిగే యుద్ధంలో అమెరికా బ్రిటనులు రెండూ ముఖ్యభాగస్వాములే అమెరికాకు సహాయభూతంగా ఇంగ్లండు

4-వ పేజీ చూడుడు.

పత్రికా రచయితల అభివృద్ధి

శ్రీ ఎస్. ఏ. బ్రెల్వీగారి వాగ్దానము

బొంబాయి, డిసెంబరు 14:—

అ. భా. పత్రికాసంపాదకుల సభాధ్యక్షుడుగా నెన్నుకొనబడిన ఎస్. ఏ. బ్రెల్వీగారి నభినందించుటకు జర్నలిస్టు అసోసియేషనువారి యాజమాన్యమున నేడు సభ జరిగెను. ఆసభలో బ్రెల్వీగారు ఉపన్యసించుచు పత్రికల ఆర్థికస్థితి యిప్పుడు చాలా బాగుగా నుండుటచే పత్రికా రచయితలుగా పనిచేయుచున్నవారికి న్యాయము జరుగునట్లు చూచుట నాపరమధర్మముగా నెంచెదను అని చెప్పిరి.

సభాధ్యక్షత వహించిన బి. జి. హార్నిమానుగారు ప్రసంగించుచు అనేక యిబ్బందులు కలిగినను పత్రికల ప్రతిష్ఠను, గౌరవమును నిలువబెట్టిన పత్రికాసంపాదకులసభవారిని ప్రశంసించి, పత్రికా స్వాతంత్ర్యమునకై సభవారింక ననేకపోరాటములు గావింపవలసి యున్నదని చెప్పెను. సభాధ్యక్షుడుగా నెన్నుకొనబడిన బ్రెల్వీగారిని ఆయన ప్రశంసించెను.

కె. శ్రీనివాసన్ గారు (ప్రెస్ జర్నలు) పూర్వాధ్యక్షుడగు కె. శ్రీనివాసన్ గారి నిరంతరకృషిని ప్రశంసించి, నూతనాధ్యక్షుని బాధ్యతలను గూర్చి ప్రస్తావించెను. చాలా రాష్ట్రములలో ప్రెస్ అడ్వయిజరీ పద్ధతి, సలహాసంఘములు సంతృప్తిగా పనిచేయుచున్నవి ఈ సంఘములపై ధ్వజమెత్తుచున్న రాష్ట్రము లింకను చాలకలవనియు, 'పెద్దమనుష్యుల ఒడంబడిక మూలముగా ఈ సలహాసంఘ మేర్పడెననియు, సలహాపద్ధతి జయప్రదముగా జరుగవలసినచో యిరుపక్షములవారు పెద్దమనుష్యులవలె వ్యవహరింపవలెననియు చెప్పెను. ఇతరులతో అనుకూలముగా మెలగుట, బ్రెల్వీగారి నైజమగుటచే పత్రికలలో పనిచేయుచున్నవారి క్షేమలాభములకు బ్రెల్వీగారు సమస్యను పరిష్కరింపబూనుకొనుననితనకు నమ్మకము కలదనియు యీ కృషిలో బ్రెల్వీగారికి పత్రికారచయితలందరు తోడ్పడెదరనియు ఆయన చెప్పెను.

సభకు రాజాలకపోవుటచే ప్రెస్సు ఆఫ్ ఇండియాపత్రిక సంపాదకుడగు సర్ ఫ్రాన్సిస్‌లోగారు హార్నిమెనుగారి కొకసందేశము పంపుచు బ్రెల్వీగారి యధ్యక్షతను సభ బలపడి, భారతపత్రికల హక్కులను కాపాడునను నమ్మకము వెలిబుచ్చిరి.

బ్రెల్వీగారు ప్రత్యుత్తర మొసంగుచు తన్ను ప్రశంసించినందుకు కృతజ్ఞత తెలిపిరి. ప్రాతఅధ్యక్షుని జేకోళ్లు పొగడిరి.

పత్రికలలో పనిచేయుచున్న వారివిషయమై ప్రస్తావించును, వారియెడల నిష్పక్షపాతమైన ధర్మమును స్థాయిసంఘసభ్యులెన్నటికిని మరువరనియు, పత్రికా రచయితలు సంతృప్తులై యున్నగాని పత్రికల ఉన్నత సంప్రదాయములను రక్షింప కీలు లేదనియు చెప్పిరి.

ఇండియా పైన రష్యా ప్రభావం

టెహరాన్ ఉదంతంపై ఒక రచయిత వ్యాఖ్య

న్యూయార్కు, డిశంబరు 14:—

టెహరాన్ వరకు స్టాలిన్, చర్చిల్, రూజవెల్టులను కప్పివేసినట్టే, రష్యా ప్రభావం పర్షియా నింకనుకాఖ ఎత్తుగడ ప్రకారం హిందూ మహాసముద్రాలపై పడిందనే అనతోపలేని "న్యూయార్క్ టైమ్స్" వాషింగటన్ విశేషరచయిత వ్యాఖ్య.

స్టాలినకు టెహరాన్ సభ మూలాన ఒక గొప్ప రాజ్యతంత్ర విజయం చేకూరిందనీ, యుద్ధానంతరం రష్యా హిందూమహాసముద్రంపై ఆధిక్యతకు గమ్యస్థానం చేరుటకు రెండూ చూచి ఇండియాను మెల్లగా తొలగలదని ఆయన అభిప్రాయం.

ఇండియా పైన రష్యా ప్రభావం

టెహరాన్ ఉదంతంపై ఒక రచయిత వ్యాఖ్య

న్యూయార్కు, డిశంబరు 14:—

టెహరాన్ వరకు స్టాలిన్, చర్చిల్, రూజవెల్టులను కప్పివేసినట్టే, రష్యా ప్రభావం పర్షియా నింకనుకాఖ ఎత్తుగడ ప్రకారం హిందూ మహాసముద్రాలపై పడిందనే అనతోపలేని "న్యూయార్క్ టైమ్స్" వాషింగటన్ విశేషరచయిత వ్యాఖ్య.

స్టాలినకు టెహరాన్ సభ మూలాన ఒక గొప్ప రాజ్యతంత్ర విజయం చేకూరిందనీ, యుద్ధానంతరం రష్యా హిందూమహాసముద్రంపై ఆధిక్యతకు గమ్యస్థానం చేరుటకు రెండూ చూచి ఇండియాను మెల్లగా తొలగలదని ఆయన అభిప్రాయం.

చర్కాసీ రష్యనుల వశము కీవురంగంలో జయ సూచన

మాస్కో, డిసెంబరు 14:—

రష్యనుసేనలు చర్కాసీని పట్టుకొన్నవని స్టాలిన్ ప్రకటన తెలుపుతోంది.

చర్కాసీని జర్మనుసేనలు ఖాళీచేసినవని చర్కాసీకి నోల్గ్రాడ్ ప్రాంతాల రష్యన్లు ఒకటి హెచ్చినదనీ జర్మను ప్రకటన తెలుపుతోంది.

రాయిటర్సు ప్రత్యేకవిలేఖరి ఇచ్చిన వార్తలున్నాడు:— కీవ్‌కు పశ్చిమంగా రష్యనుసేనలు నెగ్గి సూచనలు పొడగట్టుచున్నయి. జర్మనులకు కలిగిన నష్టాన్ని గూర్చి వార్తలు ఆక్రమించిన ప్రదేశాలకు ఏం లెక్కలోకి రావు. క్రొత్తదెబ్బ తియ్యటానికి జర్మనులు సమాయత్తమయ్యే లోపల రష్యనులు కోలుకొని తమ స్థావరాలను బలపరచుకుంటున్నారు. రష్యనులు తిరుగుదాడి ప్రారంభిస్తారో లేదో రాబోయే 48 గంటల్లోగా తేలిపోవాలి. క్రివాగ్రాడ్ మార్గంలో రష్యనులు చాలా గ్రామాలు పట్టుకున్నారనీ, జర్మనులు కి తిరుగుదాడులు విపులంగా జరిపారనీ రెడ్ స్టార్ తెలియజేస్తోంది.

నీపర్ మలుపులో జర్మనులపని ఏమీ బాగాలేదు. మూడుచోట్ల రష్యనులతో సుకుపడుతున్నారు. జర్మనులకు పక్షయిలు అందే అవకాశాలు కనిపించవు. కీవ్ రంగంలో అదృష్టచక్రం రష్యనుల వైపుకు తిరిగింది.

డిసెంబరు 13 వ తేదీన అన్నిరంగాల్లో నూ 24 శత్రు టాంకులు పనికిరాకుండా పోయినయి. 14 శత్రువిమానాలు నాశనమైనవి.

బాల్కనులకు కొత్త జర్మను పటాలములు

జర్మను వార్త

లండను, డిసెంబరు 15:—

జర్మనీనుండి, చాల కొత్త పైకపటాలములు బాల్కను రాష్ట్రములలోనికి వచ్చి చేరనివియు, అవి వెంటనే యుద్ధచర్యల సాగించునవియు జర్మనువార్తా సంస్థయు నతరాత్రి ప్రటించెను. బాల్కనులలో అన్ని ప్రాంతీయులందును తిరుగుచూ పుల ప్రాబల్య నివారణచేయుట కీసేన ఉపయోగింపబడునని తెలియుచున్నది.

గడ్డురోజులు దుమియున్నవి

జపాను ప్రజకు టోజో హెచ్చరిక

న్యూయార్కు, డిసెంబరు 15:—

జపాను ప్రధాని టోజో నొటిలోపలి యుద్ధపార్టీ అంతేవాసులను ఉద్రేకింపగల హెచ్చరించినట్లు రాయిటరీయో చెప్పినట్లు అమెరికా యుద్ధశాఖ ప్రకటిస్తోంది:— మనకు ముందు చాలా గడ్డురోజు లున్నాయి. వచ్చేసారిన జపానువారంతా ఒక్కమాటపై నుండి ఒక్కత్రాటిపై నిలవటం అత్యవసరం.

శ్రీ దుగ్గిరాల వేంకట సూర్యప్రకాశరావుగారు

80 వ జన్మదినోత్సవము

కాకినాడ, డిశంబరు 18:—

తూర్పుగోదావరిజిల్లా సంఘ ఉపాధ్యక్షులు శ్రీ దుగ్గిరాల వేంకట సూర్యప్రకాశరావుగారి 80 వ జన్మదినోత్సవము నిన్నటిరోజున జరుపబడెను. శ్రీ రాజా కె. రాజగోపాల నరసరాజుగారు, శ్రీమతి కోకా కృష్ణవేణమ్మ, శ్రీ కంభంపాటి రామశాస్త్రి, పెద్దాడ రామచంద్రరావు ప్రభృతులు శ్రీ ప్రకాశరావుగారి సేవను కొనియాడుచు ప్రసంగించిరి. శ్రీ సూర్యప్రకాశరావుగారు రైతులకు సేసినసేవ, సంఘసేవ ప్రశంసించుచు వారి 80 జన్మదినోత్సవసందర్భమున వారి నభినందించుచు ఆంధ్రదేశములో ఆసేవకమందిరములు స్థాపించుట దేశములనవచ్చెను.

మదురి అన్నపూర్ణయ్య

పెరోలుపై విడుదల

డామువా, డిశంబరు 14:—

డామువా చెరసాలలో డిటెయను చేయబడిన సెక్యూరిటీఖైదీ శ్రీ మదురి అన్నపూర్ణయ్యగారు ఒకమాసము పెరోలుపై నేడు విడుదల చేయబడిరి. డిశంబరు 6 తేదీన అన్నపూర్ణయ్యగారి భార్య మరణించుటచేత వారిని విడుదల చేయవలసినదని మద్రాసు ప్రభుత్వమువారు ఉత్తరువు గావించిరి. డామువా చెరసాలలో మద్రాసు సెక్యూరిటీ ఖైదీ లింకను 7 నురు కలరు.

భారతస్త్రీలు చీరలే ధరించాలి

ప్రఖ్యాత హాలీవుడ్ నటుని అభిప్రాయం

బొంబాయి, డిశంబరు 14:—

అమెరికా సినిమానటప్రముఖులలో నొకడైన మెల్విన్ డగ్లస్‌గారు పైనికుడుగా యిప్పుడు ఇండియాలోనున్నాడు. ఆతడు రెండేండ్లక్రితం సైన్యంలో చేరి ప్రస్తుతం కాప్టెనుగా నున్నాడు.

భారతదేశమును చూడాలనే ఆశతనకు అనేకసంవత్సరాలనుండి యుండెననియు, ఇండియా కవుకు రాగల్గినందుకు సంతోషమైనదనియు అతడు చెప్పెను. భారతదేశమున గ్రామములకు వెళ్లి ప్రజలసంస్కృతిని జీవితాన్ని తాను తెలిసికొన నెంచియున్నట్లు కూడా పల్కెను.

భారత నారీమణులు కడు సుందరవతులు. వారు చీరలకు బదులు, పాశ్చాత్య వస్త్రధారణమును అనుకరించుట తనకు యిష్టం లేదని అతడు నుడివెను. ఇటీవల డగ్లస్‌గారొక స్థానికసినిమాకు వెళ్లి ఒక భారతీయ నలనచిత్రమును కొంత సందర్శించి స్వల్ప యంత్రసామగ్రితో అంత చక్కని చిత్రం తీసినందుకు మెచ్చుకొనిరి.

12 వ శతాబ్దంనాటి శివలింగం

నిడదవోలులో దొరికిన శిలావిగ్రహముల చరిత్ర

[నిడదవోలులోని కోటదిబ్బలో పొలము దున్నుచుండగ భూస్థాపితమైన శివలింగం కనుపడినట్లు ఈనెల 8 వ తేది ఆంధ్రపత్రికలో వార్త ప్రకటింపబడెను. మా ప్రతినిధి ఆ శివలింగాన్ని దానితో కూడ దొరికిన విగ్రహములను చూచి గ్రామ ప్రముఖులను సందర్శించి గ్రహించిన పూర్తి వివరాలు ఈ దిగువ ప్రకటింపబడినవి.]

నిడదవోలు గ్రామంలో కోటదిబ్బ అను ప్రదేశములో కొద్దిరోజుల క్రిందట శివలింగ మొకటి భూస్థాపితమైనది కనబడినది. ఆ లింగము యొక్క చుట్టుకొలత 32 అంగుళములున్నూ, లింగంపొడుగు 15 అంగుళములున్నూ, పానపట్టము చిగించే క్రిందిభాగము 17 అంగుళములున్నూ మొత్తం పొడుగు 32 అంగుళములు కలదు. ఈ లింగమంతా రాళ్లు ఏకశిలపై చెక్కబడిన మరికొన్ని విగ్రహములు కూడా దొరికినవి. ఈ శిలపై బ్రహ్మ, విష్ణు, రుద్రుడు, సూర్యుడు, విష్ణు, యమ, ఇంద్రుడు వారిక్రింద హంస, నంది, నెమలి, గరుడ, చున్నపోతు, ఏనుగువాహనములు చెక్కబడినవి. ఈ ఏకశిల పొడవు 49 అంగుళములు కలదు. ఈ విగ్రహములు కొరవడుటకు కొద్దిరోజుల పూర్వము 52 అంగుళములు పొడుగు, 31 అంగుళములు వెడల్పుగల ఏకశిలా తాబేలుకూడ ఒకటి దొరికినది. యివి అన్నియు, దొరికినచోటులోనే భద్రముగా నుంచబడియున్నవి. ఈ శివలింగమూ, యొక్కయు విగ్రహముల యొక్కయు పూర్వోత్తర చరిత్రను పరిశీలించగ ఈ దిగువ వివరములు తెలియుచున్నవి.

నిడదవోలు పూర్వచరిత్ర

నిడదవోలుగ్రామము పదకొండుశతాబ్దమునుండి వైదికాధ్యయనపరులను చాళుక్య, కాకతీయ మొదలగు ప్రభువులచే పరిపాలింపబడుచు, పదునాలుగవ శతాబ్దమున మహమ్మదీయుల హస్తగత మయ్యెను. నాటినుండినేటి హిందూ ఆలయములన్నూ, యిచ్చటగల కోటలనున్నూ మహమ్మదీయులచే విధ్వంసం చేయబడినట్లు తెలియుచున్నది. ఈ ప్రాంతములందు మహమ్మదీయుల కాలమందు ధ్వంసీకరింపబడిన వైదిక సంబంధమగు లింగములు, నందులు, విష్ణ్వాళ్వారులు, శక్తులు మొదలగు విగ్రహములు అనేకములు చెల్లాచెదరుగ కనబడుచుండెను. పూర్వకాలపు శిల్పచాతుర్యము అనేకరకాలుగా ఈ ప్రాంతములందు ఏకశిలలపై తరుచుగ గోచరమగుచుండెను. పెద్ద పెద్ద

4-వ పేజీ చూడుడు.

ఇండియా గవర్నమెంటు

5 సం॥ ల్ వడ్డీలేని 1949 ప్రైజు బాండ్లు

సరికి సరి జారీచేయబడి 15-1-1949 నాటి లగాయతు సరికిసరిగా చెల్లించబడును.

రు 10/లు రు 100/లు 15-1-1944 నుండి అమ్మబడును.

ప్రైజు బాండ్లు (దేశర్ బాండ్లు రూపములో నుండును) రిజర్వు బ్యాంకు ఆఫ్ యిండియా తాలూకు యిండియన్ ఆఫీసులలోను, ఇంపీరియల్ బ్యాంకు ఆఫ్ యిండియా బ్రాంచీ లన్నిటిలోను, బ్రిటిష్ యిండియాలోని అన్ని గవర్నమెంటు ట్రెజరీలు, సబ్ ట్రెజరీలలోను, ఇండియా గవర్నమెంటు ట్రెజరీ పనులు చేయుచున్న ఇండియాలోని సంస్థానములలోను, అమ్మబడును. చందాలు నగదు పూర్వముగానే అంగీకరింపబడును. ప్రాతపూర్వకమైన దరఖాస్తులు అవసరము లేదు.

ఈ బాండులకు వడ్డీలేదు. అయితే, 15-7-1944 మొదలు 15-1-1949 వరకు, ఆరునెలల కొకసారి ప్రతియేడు జనవరి 15-వ తారీఖునందును జూలై 15-వ తారీఖునందును, పూర్తిగా అమ్మబడిన ఒక్కొక్కరకము బాండ్ల విషయములో ఇండియా గవర్నమెంటువారి పరిశీలనక్రింద, ప్రైజులకు లాట్లవారీగా డ్రాయింగు జరుగును.

రు 100/-లు రు 10/-ల రకములలో ఒక్కొక్క దానికి ఒక లక్ష బాండు ఉండును. పూర్తికాబడిన ప్రతి రకములోను ఆరుమాసముల ప్రైజులు దిగువ నిచ్చముగా యేర్పాటు చేయబడును.

రు 100/-ల ప్రమాణము గల రకము

1 బహుమతి	రు. 50,000/-	...	రు.	50,000/-
2 బహుమతులు	రు. 20,000/-	...	రు.	40,000/-
2 బహుమతులు	రు. 5,000/-	...	రు.	10,000/-
పూర్తిగాబడిన బాండ్లరకం అయిదుబాండ్లకు ప్రతి 6 మాసాలకు మొత్తం			రు.	1,00,000/-

రు 10/-ల ప్రమాణము గల రకము

1 బహుమతి	రు. 2,500/-	...	రు.	2,500/-
2 బహుమతులు	రు. 1,250/-	...	రు.	2,500/-
5 బహుమతులు	రు. 500/-	...	రు.	2,500/-
10 బహుమతులు	రు. 250/-	...	రు.	2,500/-
పూర్తిగాబడిన బాండ్లరకం అయిదుబాండ్లకు ప్రతి 6 మాసాలకు మొత్తం			రు.	10,000/-

చందాలు తీసికొనుటకు అధికార మివ్వబడిన నోటు ఆఫీసులనుండి మైనను పూర్తి వివరములు తెలిసికొనవచ్చును.

ఉచితం

మా లక్కీ-క్లాత్ వస్త్రములు, గౌన్లు, టవల్సు ప్రతివారు అమ్మవచ్చును ప్రతి రు 6-0-0 నుండి రు 1-0-0 కమీషనే గాక వ్యాపారమును బట్టి చీరలు, ధోవతులు, వస్త్రములు వగైరా ఉచితం రు 6-0-0 లు పంపిన శాంపిలు వగైరాలు పంపబడును

శేషరంజని గుడ్‌లక్ ఎంపోరియం,
తెనాలి, గుంటూరుజిల్లా

మీటింగు నోటీసు

ఒంగోలు పశువుల సంత సంఘసభ
(జనరల్ బాడీ)

పై సంఘముయొక్క జనరల్ బాడి సమావేశము, కార్యనిర్వాహక వర్గమును ఎన్నుకొనుటకుగాను 1-1-1944 శనివారం సాయంత్రం 4 30 గంటలకు ఒంగోలు పశువుల ఆస్పత్రి ఆవరణములో జరుగును పై సంఘసభ్యులు ఎల్లరును రాప్రార్థితులు.

అధ్యక్షుడు

వేలం నోటీసు

శ్రీ రామలింగేశ్వర రైసు మిల్లు
పెదయెరికిపాడు, గుడివాడ, కృష్ణాజిల్లా

ఈ మిల్లు ఒక సం॥రం వరకు చేసుకొనుటకు అద్దెకు ది 19-12-1943 తేది మధ్యాహ్నం 2 to 5 గంటల మధ్య మిల్లు వద్ద వేలంపాట వేయబడును మిల్లులోజుక 800 బస్తాలు ధాన్యం అడుగునని అంచనా వేయబడినది. వరతులు పాటకాలమందును, కరపత్రములవల తెలియవలయబడును

వల్లూరి వెంకటసూర్యనారాయణ,
బి ఏ, బి ఎల్, రిసీవరు
బందరు, 11-12-1943

శ్రీ దేశోద్ధారకఅనాథాశ్రితసదనం
తెనాలి

బాలవితంతువులకు చక్కని అవకాశము ప్రతువులపోషకత్వము - విఖ్యాతానాథుల పరుల అగ్రతత్వము-విద్యావంతులయాజమాన్యము - శేషవిద్యార్థి విద్యార్థినుల కుచితవిద్యాభ్యాసనభోజనాలు

యం. వి ఆర్ కృష్ణశర్మ, కార్యదర్శి
శ్రీమత్ ఉగ్గుమూడి రాజావారు, మద్రాసుపోషకులు
అడిగి బాపిరాజు గారు బి ఎ బి ఎల్, అధ్యక్షులు
శ్రీమతి పోలూరి మాణిక్యమ్మ, స్థానికులు

త్వరపడుడు! నూతన ప్రచురణము!

శ్రీమదుత్తర రామాయణం

(ఆంధ్ర వచన గ్రంథము)

జయపుర సంస్థాన కవులగు పండిత సత్యనారాయణరాజు గారిచే వ్రాయబడి మాకే ప్రచురింపబడినది తేనెలొలుకు శైలితో శ్రీ శ్రీ శ్రీ జయపుర మహారాజావారి ధూమికతో చిత్రపటములతో సిద్ధముగానున్నది. వాల్మీకివ్రాసిన సంస్కృతోత్తరరామాయణమునకు ఇది సరియైన తెనుగువచనగ్రంథము వెల రు 3-0-0 క్యాలికోబైండు

భువయువారు ఈదిగువవారివద్ద బడయగలరు
వేమూరి నాగేశ్వరరావు, జ్జా
రిసెప్షనిస్టులు, ఇన్సునుసేట లాజమండ్రి
ఆర్ వేంకటేశ్వర్ అండ్ కో,
ఆనంద ముద్రణాలయము, లోకోగ్రాఫర్, మద్రాసు

ఆంధ్రబ్యాంకు లిమిటెడ్

స్థాపితము 1928.
హెడ్డాఫీసు మచిలీపట్టణము.

బ్రాంచీలు
విజయనగరం, పామర్రు-కోట, కాకినాడ, రాజమండ్రి, యేలూరు, బెజవాడ, గవర్నరుపేట (బెజవాడ), గుంటూరు, బ్రాడ్‌పేట (గుంటూరు), నరసారావుపేట, నెల్లూరు, ఒంగోలు, చీరాల, దుగ్గిరాల

పరిపాలకవర్గమువారు సంతోషపూర్వకముగ తెలియచేయునదేమనగా

మా బ్యాంకు బ్రాంచి
గుడివాడయందు
పి పిరయ్యచౌదరిగారి బిల్డింగులో
11—12—43 శనివారము
చల్లపల్లి రాజాసాహెబ్ జడ్జికల్ అక్రాక్ బ్రుతు రాజాయార్లగడ్డ పిచరామప్రసాద్ బహదూర్ వారిచే తెరవబడినది.

నవయౌవనము

పర్యవృద్ధి ఎ పి యాకుతి శ్రీధరమెడలందు తేజస్వంతమైన పుంసత్వము నిచ్చి క్షీణించిన నరములకు పటుత్వము చేకూర్చి ఎల్లరును దాంపత్య జీవితమునుయోక్క ఆనందమును కలుగచేయును వెల సీసా రు 10/-
మదనమంజరీఫార్మసీ, 184, సైదాపేటరోడు, మద్రాసు
బెజవాడ -శ్రీనివాస మెడికల్ స్టోర్సు, పార్కురోడు
కాకినాడ -లక్ష్మీనారాయణ అండ్ కో
రాజమండ్రి ఈశ్వరరావు అండ్ కో, మెయిన్‌రోడు
పాలకొల్లు -లాంబే బ్రదర్సు కంపెనీ

క్షీరవర్ధిని
లక్షమాలనన్నవ్రణములకు అద్భుతమగు ఔషధము
అమరావతీనిలయము, బెజవాడ

గంటలపంచాంగం

స్వభాను సం॥ మార్గశీర్ష బ॥ పంచమి 1943 సం॥ డిసెంబరు 16 గురువారం

సూ॥ పం తె 5-36 ఆ॥ రా 3-50 వర్జ్యం మ 3-26 ల 5-12 కు.

బ॥ షష్ఠి డిసెంబరు 17 శుక్రవారం

॥ మ పూర్తి మఘ తె 6 29 వర్జ్యం సా 5-10 ల 6-56 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ మార్గశీర్ష బ॥ చవితి
బుధవారము

జెక్ - సోవియట్ ఒడంబడిక

జెకోస్లావియా ప్రభుత్వముతో సోవియటు ప్రభుత్వము గావించుకొనిన ఒడంబడిక అనేక విధములు ముఖ్యమైనది. జర్మను దురాక్రమణలచే శాంతిశీకములై పోయిన అనేక ఐరోపా రాష్ట్ర ప్రభుత్వములిపుడు లండనునం దాశ్రయముల నేర్పరుచుకొనియున్నవి. ఆవి యెంత వరకు సరియైన వను విషయమును గురించి, మిత్రరాజ్యములయందు కొంద రపుడే సంశయముల వెలిబుచ్చుచుండిరి. అట్టి శాంతిశీక ప్రభుత్వములలో జెకోస్లావెకియాయొకటి. సోవియటు రష్యావంటి బలవత్తర మగు దేశ మిపుడు జెకోస్లావికియా ప్రభుత్వమును అంగీకరించి మైత్రి యొడంబడిక గావించుకొనుటచే, ఇతర శాంతిశీక ప్రభుత్వములకు గూడ, కొత్త ధైర్యము లభించును. అతియగాక, తూర్పు ఐరోపాదేశములయెడల సంగ్రామానంతరము సోవియటు రష్యా అనుసరించు వైఖరియు, ప్రస్తుత సంగ్రామమున రష్యను లక్ష్యములు గూడ ఈ యొడంబడిక వలన చూచాయక వెల్లడి యగుచున్నవి.

ప్రస్తుతము జర్మనీపై సంగ్రామమున పరస్పరము సహాయమొనర్చుకొనుటకును, నాజీప్రభుత్వముతో విడిగా సంధియొనర్చుకొనకుండుటకును, జెకోస్లావెకియా సోవియటు ప్రభుత్వము లీయొడంబడికయందు ర్ణయించుకొనినవి. సంగ్రామానంతరము ఉభయ ప్రభుత్వములు స్వదేశరక్షణకును, రాజకీయ, ఆర్థిక విషయములందును పరస్పర సహాయముతో వ్యవహరించుట గూడ ఈ ఒప్పందమునందలి ప్రధానాంశములలో నొకటి. పోలండు గూడ, ఈ యొడంబడికయందు జేరు నభిలాషను దెలుపునెడల—చేర్చుకొనెద మని ఉభయ ప్రభుత్వములు సూచించినవి. ఈ పరతులవలన జెకోస్లావియా నుండియు, పోలండు నుండియు జర్మను సేనల వేళ్లగొట్టు కార్యభారమును సోవియటు ప్రభుత్వము వహించుచున్నది. రష్యను సరిహద్దులనుండి నాజీసేనల తరిమివేయుటతో సోవియటు ప్రభుత్వము సంతృప్తిపడి యూరకొను ననియు, పిమ్మట నాజీ విధ్వంసమున కెక్కువ యుత్సాహమును గన్పరుప దనియు భ్రమించుచున్న వారి కిది కనువిప్పగ నుండుట నిశ్చయము.

ఈ యొడంబడిక వలన ఐరోపా యందలి తూర్పు దేశములయందు సోవియటురష్యాయొక్క పలుకుబడి ఎక్కువగ వ్యాపించును. ఆ ప్రాంతములలో రష్యాయే బలవత్తర మైనదగుటచే, పోలండు జెకోస్లావికియాల వంటి చిన్న దేశములు, ఆర్థికముగను ఇతరవిధములుగను గూడ సోవియటు రష్యాపైననే ఆధారపడవలసివచ్చుట సహజము. కాని, ఈ యొడంబడికలో సోవియటుల ఉద్దేశము— తూర్పు ఐరోపా దేశముల మీదుగ జర్మనులు మరల తమపైదండయాత్ర సాగించకుండ నివారించి ఆత్మరక్షణకు కట్టుబాటు లొనర్చుకొనుటయే గాని ఇతరము గాదు. ఇట్టి యుద్దేశముతోడనే 1935 సంవత్సరమున సోవియటు రష్యా జెకోస్లావెకియాతో పరస్పర సహాయపు ఒడంబడికను గావించుకొనెను. జెకోస్లావియా కపుడు ఫ్రాన్సు మొదలగు దేశములతో గూడ నిట్టి సహాయపు ఒడంబడికలు గలవు. కాని, జెకోస్లావియాను, హిట్లరు బెదిరించినపుడు, ఫ్రాన్సు, బ్రిటనులు జెకోస్లావియాకు సహాయమొనర్ప జాలమని వెనుకాడినవి. సోవియటు రష్యా మాత్రము తన వాగ్దానము చెల్లించుటకు సంసిద్ధతను వెల్లడించెను. జెకోస్లావియా ప్రభుత్వము తుదకు భయపడి, పోరాటము లేకయే హిట్లరుకు లొంగిపోవుటచే, రష్యా అపుడు జర్మనీపై సంగ్రామమున దిగవలసిన అవసరము తప్పినది.

సోవియటు రష్యా యొక్క బలసంపదలీ సంగ్రామమున వెల్లడియైనవి. బ్రిటను అమెరికాలవంటి పాశ్చాత్య రాజ్యములు రష్యాను "అంటరానిది"గ పరిగణించు రోజులు పోయినవి. రష్యా సహాయముతో, ఐరోపాయందేగాక, ప్రపంచశాంతినిగూడ సంరక్షించుటకిపుడు అమెరికా బ్రిటనులు ఆతురపడుచున్నవి. కనుక, జెకోస్లావికియా గాని, మరే ఐరోపారాష్ట్రముగాని, సోవియటు వాగ్దానముయొక్క ప్రయోజనమును గురించి శంకింపనక్కరలేదు; అందుచే నీ జెక్-సోవియటు ఒడంబడిక తూర్పు ఐరోపాలో శాంతి రక్షణకు సుస్థిరమగు పునాదిగ నుపకరించునని చెప్పవచ్చును.

మోరోనదివద్ద జర్మన్ల నిరోధం

భారతసేనల ముందంజ

లండను, డిశంబరు 14:—

అష్టమ సేనవున్న మధ్యరంగంలో భారతసేనలు ఇంకా ముందుకు పోయినవని నేటి మిత్రప్రకటన తెలుపుతోంది.

ఏడ్రియాటిక్ తీరరంగాన అనేకమైన శత్రు తిరుగుదాడులను మిత్రసేనలు తరిమికొట్టినవి. శత్రువుకు చాలనష్టము కలిగించినవి. పంచమసేన వుండేచోట ఫిరంగుల కాల్పులు, వేగు చూచివచ్చుటమాత్రమే జరిగింది.

ఆల్జీర్సురేడియో ఇల్లా చెప్పింది:—

అష్టమసేనలో నున్న కెనడియన్ సేనలు మంచివిజయాలు చేకొన్నాయి. శత్రు ఉగ్రబలం ప్రబలంగావుండినా ఓర్టోనా ప్రాంతాన వున్న ఒక కొండను పట్టుకున్నాయి

రాయిటర్సు విలేఖరి ఇల్లా వ్రాస్తున్నాడు:—

పంచమసేన అష్టమసేనల రంగాలు మేఘావృతమై వున్నాయి. వుండివుండి వర్షం కొడుతూవుంది. రోడ్లన్నీ బురదమయం. పంచమసేన రంగంలో ఉభయులు పిరంగులు గుప్పించుకుంటున్నారు. కామిని, మన్గియోర్ పర్వతాలు మిత్రవశమైనపుడు దొరికిన వైదీలు, తమకు హెచ్చు నష్టము కలిగిందని వప్పుకుంటున్నారు.

ఇండియా ఆర్మీ అధ్యక్షుడు ఒకడు ఇల్లా వ్రాస్తున్నాడు:—

మోరోనది భారతీయులను ముప్పు తిప్పలా పెడుతోంది. జర్మను ఫిరంగి వర్గాన్ని లెక్కచేయకుండా గూడా భారతసేనలు నదిపై వంతెనలు కడ్తూనే వున్నాయి. ఇది పెస్కారాకు, రోమకు పోవటానికి కీలకస్థానం గనుక జర్మన్లు గట్టిగ నిరోధిస్తున్నారు. జర్మనువిమానాలు బాంబులమందల్లా గోదచేసుకుంటూ వచ్చి మిత్రవిమానాల్ని శత్రువుల పాలిట బడుతున్నాయి. సంగ్రో, మోరోనదులమధ్య జర్మన్ల నానా బీభత్సం చేస్తున్నారు. గ్రామాల్లో పడి చేతికందినదల్లా దోచుకుని ఎవరైనా దక్కిన్నంటే బాడాగ్లియో ఇస్తాడు పుచ్చుకోమంటున్నారు!

'సామ్రాజ్య నిర్మూలనం మనపనిగాదు'

అమెరికా యుద్ధాశయములు

అమెరికా రచయితవాఖ్య

న్యూయార్కు, డిసెంబరు 13:—

శనివారపు ఈవినింగుపోస్టు పత్రికలో సుప్రసిద్ధఅమెరికను గ్రంథకర్తయగు డి. మారీ బెన్సుగారొకవ్యాసము వ్రాయుచు అమెరికా యుద్ధాశయములనుగూర్చి నిమ్మపటముగా నిట్లు వ్రాయుచున్నారు:—

యుద్ధానంతర ప్రపంచస్వరూపము విషయమై అమెరికనులు ఈ కపటనాటకమును కట్టిపెట్టవలసిన సమయము వచ్చినది. మన యుద్ధాశయములలో ఐరోపాదేశములసామ్రాజ్యములను చెక్కుచెదరకుండ నుంచుట మాత్రమేగాక, రష్యాను బలపరుచుటగూడ చేరియున్నది. మనము జయించుచో రష్యా బలపడక తప్పదు.

యుద్ధానంతరము తమ సామ్రాజ్యములు చెక్కుచెదరకుండ నుండుటయే తమ ఆశయమని యుద్ధములో మనను చేరకపూర్వపే మన ఐరోపామిత్రు లందరును స్పష్టముగా చెప్పియుండిరి. ఇట్టి ఆశయముగల మిత్రులతో మనము చేరినప్పుడు ఈ ఆశయమును వారు వదలుకొనవలెనని మన ప్రభుత్వము కోరియుండలేదు; ఈ ఆశయమును వారు వదలుకొందురని ఆశించియుండలేదు. సామ్రాజ్యతత్త్వమును, ముఖ్యముగా ఐరోపీయ సామ్రాజ్యములను కూలద్రోయుటకు మనము పోరాడుచున్నామను భావమున పట్టుకొని ప్రాకులాడుచున్న అమెరికాకనులు ఈ భావముతో మనము పోరాడుట లేదనుటకు గల ప్రబలసాక్ష్యమును మార్చివేయుచున్నారు. యుద్ధానంతర ప్రపంచవ్యవస్థ విషయమై అమెరికాయందలి సామాన్య ప్రజలు ఈక్రిందివిధముగా తలచుచున్నారు:—(1) ఐరోపా సామ్రాజ్యముల పునర్నిర్మాణమునకు తోడ్పడుచున్న అమెరికావారు, సదరు సామ్రాజ్యములతో కలియుటగాని, పోటీచేయుటగాని అమెరికావారి కిష్టము లేదు. (2) మన ప్రచారకులేమి చెప్పినను రష్యా నియంతృత్వముపై ధ్వజమెత్తు ఉద్దేశ్యము వారికి లేదు. అయిష్టులుగానున్న ఐరోపా, ఆసియాప్రజలపై మన ఆశయములను బలవంతముగా నంటగట్టునుద్దేశ్యముతో మనము యుద్ధములో దిగితిమని వారాలానుంది అమెరికనులు నమ్ముట లేదు. సామ్రాజ్యనిర్మాణమునందు జర్మనీ, జపానువారవలంబించుచున్న పద్ధతులు మన క్షేమమునకు భంగము కలిగించుచుండుటచే మనము యుద్ధములో దిగితిమి.

పసిఫిక్ రంగంలో శత్రువుపై గట్టిదెబ్బ

త్వరలోనే పడగలదని కర్నల్ నాక్సు ప్రకటన

వాషింగటను, డిసెంబరు 14:—

పసిఫిక్‌లో పెద్దఎత్తున శత్రువుపై దెబ్బ తీయడానికి ముందుగా చేయవలసిన సన్నాహములన్నీ పూర్తి అయినవనీ, త్వరలో శత్రువుపై గట్టిదెబ్బలు పడగలవనీ అమెరికా నౌకామంత్రి కర్నల్ నాక్సు ప్రకటించాడు. పసిఫికులో పరిస్థితి తమ నౌకాబలం వశం దప్పిపోయిందని టోకియో రేడియోలో ప్రకటించుకున్న వార్త తాత్పర్యం శత్రువు తన బలహీనతను ఒప్పుకున్నట్లే నని కర్నల్ నాక్సు వ్యాఖ్యానించాడు.

విమానయుద్ధంలో పసిఫిక్ రంగంలోమిత్రరాజ్యవిమానం ఒకటి పోతే, శత్రువిమానాలు కనీసం ఏడెనిమిది నష్టమయిపోతున్నవట. వందలకొలది శత్రువిమానాలు ముంచివేయబడుతున్నవి. ఇదిరకంగా రేవులలో శత్రు పరిధరాణాలు కనుపించడమే లేదట. తమదే పైచేయని శత్రువు ప్రకటించుకోవడమంతా ప్రగల్భమని కర్నల్ నాక్సు చెప్పినాడు.

రష్యా - జెక్ సంధి

పోలండు వర్గాలలో ఆలోచనలు

లండను, డిసెంబరు 14:—

రష్యా-జెక్ సంధి జరిగింది. గనుక, తదనుగుణంగా పోలండు-రష్యా సంబంధాలను పునః నెలకొల్పుకోడంలోనం పోలండు వర్గాలలో ఆలోచనలు కలిగినవి. త్వరలో ప్రవాసంలోని పోలండు ప్రభుత్వ ప్రధాని, విదేశాంగమంత్రి ఈడెన్ మంత్రితో సంభాషిస్తారని తెలుస్తున్నది.

రెండవరంగము

జనరల్ స్మట్స్ ప్రకటన

ప్రిటోరియా, డిశంబరు 14:—

"రెండవరంగ మేదయ్యా" అన్న ప్రశ్నకు "వస్తుంది వుండదయ్యా" అని జనరల్ స్మట్స్ నేడు పత్రికా ప్రతినిధుల సభలో ప్రకటించాడు.

తమ లండనులో పార్లమెంటు సభ్యుల ప్రత్యేక సమావేశంలో చేసిన ప్రసంగం నిర్ణయమైన ఒక వైఖరిని సూచించ కాదనీ, స్వీయాభిప్రాయములను వెల్లడించడం మాత్రం జరిగిందనీ జనరల్ స్మట్స్ వెల్లడించాడు.

గంజాం జిల్లాలో రాజప్రతినిధి పర్యటనం

క్షుధార్తులయెడల సానుభూతి

కటకము, డిసెంబరు 13:—

గంజాముజిల్లాలో తుఫానువల్ల నిరాధారులైన వారికి యేర్పరుపబడిన ధర్మసత్రములను నేడు రాజప్రతినిధి దంపతులు వీక్షించిరి. ఒరిస్సా గవర్నరుగూడ వావెల్ ప్రభు దంపతులతో నుండెను.

మొదట వారు రంభారైలుస్టేషనువద్ద ఒరిస్సా రిలీఫ్ కమిటీవారు వారమునకు రెండుసార్లు 4 వేలమందికి అన్నము పెట్టుచున్న శేంద్రము నుమాచిరి. తరువాత వారు 1942 సం॥ గాలివానలో విపరీతముగా నష్టపడిన వాలూరు ప్రాంతమునకుబోయి, అచ్చటినుండి హుస్సూరు, గంజాము, ఛత్రపూరు, గోపాల్‌పూరు, బరంపూరులయం దేర్పరుపబడిన ఉచితభోజనశాలలను వీక్షించిరి. గంజాము గ్రామమునుండి ఛత్రపూరు వెళ్లు మార్గమున రాజప్రతినిధి కారునాపించి, రోడ్డుప్రక్కన జరుగుచున్న పరిశోధలను స్వయముగా చూచెను. ప్రజల నిజస్థితి తెలిసికొనుటకు రాజప్రతినిధి చూపుచున్న ఆతురత యిందువల్ల స్పష్టమగుచున్నది.

ప్రజలకు కూలి దొరుకుచుండుటచే ఉచిత భోజనశాలలకు వచ్చువారిసంఖ్య నానాటికి తగ్గుచున్నదని. ప్రతి భోజనశాలలోను రాజప్రతినిధికి తెలుపబడెను. ఐనను ప్రక్క ఎముకలు బయటబడినవా రనేకులు అన్నిభోజనశాలలవద్దను కనబడిరి. పిల్లలకు గోచీ గుడ్డ తప్ప మరేట్టి అచ్ఛాదన లేకపోవుటచే వారికి బట్టలు, వైద్యసహాయము ముఖ్యమని ప్రతిచోట చెప్పిరి.

బరంపురంవద్ద గవర్నరుగారి పొట్టగల ఒక కౌలు నివాసము ప్రత్యేకి చూచి, అతని కౌలు మృత్యుముఖమునుండి తప్పించి యుండిరని యీ, ఇప్పుడతడు ఆనారోగ్యముగా కనబడుచున్నను ఒక మాసము క్రింద తానతని చూచినప్పటికంటె అతనిస్థితి చాల అభివృద్ధి యయ్యెననియు నెప్పెను.

రంభా, గంజాము ఉచితభోజన శాలలలో పసిపిల్లలకు రోజు ఆవు పాలిస్తబడుచున్నవి.

ఈ భోజనశాలలలో కొన్నిటిని ఒరిస్సా వర్తకుల రిలీఫ్ కమిటీవారు నిర్వహించుచున్నారు. మరి కొన్నిటిని ప్రభుత్వ ద్రవ్యసహాయముతోను, ప్రభుత్వోద్యోగులతో డ్వాటుతోను ధర్మసంస్థలవారు నిర్వహించుచున్నారు. అన్నిటిలోను ఆహారమొకే విధముగానున్నది. ప్రతికేంద్రములోను వారమునకు రెండు సార్లు నిరాధారులకు రెండు పూటలు అన్నము పెట్టుచున్నారు.

పూరీక్షేత్ర సందర్శనము

కటకము, డిసెంబరు 14:—

పూరీ జిల్లాయందలి మహాక్షేత్రము పూరిని, భువనేశ్వరమును చూచిన తరువాత రాజప్రతినిధి దంపతులు ఉత్కళ పర్యటనమును సమాప్తము గావించిరి. పూరీయందలి రఘునాథస్ గ్రంథభాండాగార సౌధాంతస్థుండి జగన్నాథ దేవాలయమును, రాజప్రతినిధి దంపతులు వీక్షించిరి.

వీరహరికృష్ణపురమున గ్రామస్థులు భారతదేశ ఆచారము ననుసరించి సన్నాయి మేళముతో రాజప్రతినిధిని ఆహ్వానించిరి. పండితులు వారిపై అక్షతలను చల్లిరి. గ్రామ నిర్మాణవిధానమును రాజప్రతినిధి దంపతులు కడుంగడు ప్రశంసించిరి.

భండగిరిలో వారు ప్రాచీన బౌద్ధస్థూపాలను చూచి చాలా ఆనందించిరి.

దక్షిణాఫ్రికాలోని భారతీయులు

డర్బాన్, డిసెంబరు 13:—

ఈ శతాబ్దంలో యూరోపియనులతో సమానంగా భారతీయులకు ఓటింగు అధికారం ఇవ్వాలనే అభిప్రాయం ఏర్పడదు అని ప్రావిన్షియల్ కౌన్సిలరు ఇ. ఆర్. థామగారు సేటాల్ శాస్త్రీయ యుద్ధానంతర పునర్నిర్మాణ విచారణసంఘంవారి ఎదుట సాక్ష్యమిస్తూ చెప్పాడు.

భారతీయులకు సమానహక్కు లిత్వటం వల్ల ఐరోపియులకు రక్షణ ఎట్టిపరిస్థితిలోనను దానికి సమాధానంగా పార్లమెంటులో గోలచేసే మైనారిటీకి స్థానమున్నే రాష్ట్రాల లోనూ, పురపాలక సంఘాలలోనూ ప్రాతినిధ్యానికి ఆందోళన చేస్తారు. అందువల్ల వాళ్ళకి ఓటింగు హక్కు నివ్వదలచుకుంటే ముందు మున్సిపాలిటీలను మూసి ప్రారంభించాలన్నారు.

ఈడ్రిక మార్తల హత్య

డాసువా, డిసెంబరు 14:—

డాసువాలో ఒక నిట్టెర్లు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టరును, అతని ఏడేళ్ల పుత్రికయను 12 ఏండ్ల బాలికను యెవ్వరో హత్య గావించిరి. రక్తములో తేలి యాడుచున్న వీరి శవములను నేటి వేకువజామున ప్రజలు చూచి నివ్వెఱపోయిరి. పోలీసువారు క్షీణగ్యాపు చేయుచున్నారు. ఈ హత్యలకు కారణము తెలియదు.

స్థానిక వార్తలు

డిటెన్యూల విడుదల

మదరాసు, డిశంబరు 15:—

కె. వంగిమెట్టి, బి. టి. గంధన్నగార్లు (కడప) తంజావూరు జైలునుండి ఎట్టివరతులులేక విడుదల చేయబడిరి.

శ్రీ పుల్లారెడ్డిగారు

సి. పుల్లారెడ్డి ఐ. సి. ఎస్. గారు మదరాసు కార్పొరేషను కమిషనరుగ జనవరినుండి యింకో ఆరునెలలవర కుండునట్లు ప్రభుత్వంవారు ఉత్తరువు చేసిరి.

ప్రమాదం

జనరలు ఆస్పత్రిలో పద్మావతి అమ్మ (18) అను రోగి చికిత్స నొందుచు నర్సు వేడినీరు కాపడం చేయుచుండగ, రోగి చేయి తగిలి వేడినీళ్లతొట్టె మీదపడి కాలిపోయినందున, మరునాడు చనిపోయెను.

దొంగతనం

త్యాగరాయనగరం పరోజినీదేవి సెం 1 యింటియందుండు రాధాబాయను 21 త్రిమెన్న రాత్రి 7-30 గం. పెరటిలో దొడ్డికి పోయి ఎంతసేపటికి తిరిగి రానందున, బంధువులు భీతిచెంది వెదుకగ దొడ్లో తెలివితప్పి పడియుండెను. ఒంటిపై దెబ్బలుతగిలి దూ. 1000 విలువగల నగలు పోయినవి. రాయపేట ఆస్పత్రిలో చికిత్స చేయబడెను.

మదరాసులో కట్టెల రేమనింగు సందర్భమున కుటుంబాల లెక్కలుగైకొనుట డిశంబరు 18 నుండి ప్రారంభమగును.

కోయంబత్తూరు జిల్లాలో కొబ్బరిగాలు తాలూకాయందు బంజరుభూములందు రయితులకు పట్టుపురుగులను పెంచుటకు మంజెకేజెట్లు నాటుటకై 20,000 ఎకరములను ప్రభుత్వంవారు ప్రత్యేకించిరి.

ప్రభుత్వంవారి గ్రాంటులు పొందెడి విద్యాసంస్థలందు (ఎయిడెడు పాఠశాలలు) ఉపాధ్యాయులకిచ్చు కరువుభత్యములు మొత్తం ఆమోదింపబడిన ఖర్చులో కలిపి పుచ్చుకోవచ్చునని ప్రభుత్వంవారు ఉత్తరువుచేసినట్లు తెలియుచున్నది.

పట్టుకోటాయిలో సాగువసతులు

తంజావూరుజిల్లాలో పట్టుకోటాయి తాలూకాయందు రయితులు రుణధాతలవద్ద యెక్కువ వడ్డీకి రుణాలు తెచ్చుటలేక క్రొత్తనేలను సాగులోనికి తేలేకుండావున్నారని, సహకార వ్యవసాయ సంఘములు స్థాపించి రయితులకు రుణము లివ్వవలెనని సూచింపబడెను. కనుక ముందుగ అల్లతూరుగ్రామమునందు ఎకరానికి రూ 50 చొ॥ 15 సాలీనా వాయిదాలపై తీర్పుటకు ధాన్యం మాత్రమే పండించువారికి మూడు ఫసలీలవరకు భూమిశిస్తు వసూలుచేయరాదనీ నీటి తీరువ మాత్రం వసూలు చేయవలెననియు ఒక స్కీమును ప్రభుత్వంవారు మంజూరుచేసిరి.

ఉద్యోగుల మార్పులు

సి. వి. అళగిరి మొదల్యారుగారు, మదరాసు క్రైముబ్రాంచి అసిస్టెంటు పోలీసు కమిషనరుగ నియమింపబడిరి.

డబ్ల్యు. హెచ్. రైటుగారు పోలీసు డిప్టీ ఇన్‌స్పెక్టరు జనరలు రైల్వేపోలీసు ఐ. జి. గా బిమపురగారిస్థానే నియమింపబడిరి.

ఇ. హెచ్. కోలుబ్రూకుగారు, ఉత్తర రేంజి పోలీసు డిప్టీ ఇన్‌స్పెక్టరు జనరలుగా రైటుగారిస్థానే నియమింపబడిరి.

రా. బ. కె. పి. జనార్దన రావుగారు, సెంట్రలురేంజి డిప్టీ పోలీసు ఇన్‌స్పెక్టరు జనరలుగా కోలుబ్రూకుగారి స్థానే నియమింపబడిరి.

ఆర్. కృష్ణమూర్తి అయ్యరుగారు, లోకలు అడ్మినిస్ట్రేషనుశాఖ అసిస్టెంటు కార్యదర్శిగ తాత్కాలికంగ నియమింపబడిరి.

సి. ఎల్. బెజ్జిగారు, స్పెషలుకోర్టు న్యాయమూర్తులు, మదరాసు, సూపరింటెండింగు ఇంజనీరుగ రా. బ., ఎ. లక్ష్మీనారాయణగారి స్థానే నియమింపబడిరి.

వి. వి. సుబ్రహ్మణ్యంగారు, విద్యాశాఖ డిప్టీ సెక్రటరీ జనవరి 15 నుండి 2½ నెలలు సెలవుపొందగబడిరి. సి. ఎ. హూరే, సబుకలక్టరు మనవపట్టి, వారిస్థానే డిప్టీ కార్యదర్శిగ నియమించబడిరి.

పి. వి. కృష్ణయ్యగారు సహకారసంఘముల డిప్యూటీ రిజిస్ట్రారు ఇండియా ప్రభుత్వంక్రింద దక్షిణప్రాంతముల సప్లయి కంట్రోలరువద్ద నియమింపబడిరి.

సర్ విజయాగారి ప్రకటన

రాజమండ్రి, డిశంబరు 15:—

ఆంధ్రమహాసభాధ్యక్షులు సర్ విజయాగారు యిట్లు ప్రకటించుచున్నారు:—

ఆదివారం 19 వ తేదీ శ్రీకాకుళంలో సాయంకాలం 5 గం. జరుగు స్థానీయసంఘ సభకు సభ్యులందరికి ఆహ్వానములు మదరాసునుండి కార్యదర్శి మూలాలు ప్రకారం పంపియుండెను. కాని పైనిలాసములు సరిగా లేక కొందరికి సకాలమున అందకపోయినచో సరకుచేయక తప్పక సభకురావలెనని అందరిని కోరుచున్నాను.

వెంటనే నాయకులను విడుదలచేయవలెను

భారతవాణిజ్య మహామండలి వారికోర్కె

న్యూఢిల్లీ, డిశంబరు 15:—

భారత రాజకీయనాయకులను 19 మాసములపైగా నిర్బంధమునందుంచినందులకు ఆదుర్దా తెలుపుచు నేడు భారత వాణిజ్య మహామండలి కార్యనిర్వహణవారొక తీర్మానం గావించిరి.

నాయకులను అరెస్టుచేసి డిటెయిను చేయుటకు కారణము లెట్టివైనను, యిప్పుడు దేశములో స్థితిగతులు మారినవనియు, వెంటనే నాయకులను విడుదలచేయు టవసరమనియు తీర్మానము తెలుపుచున్నది.

సూరత్ బాంబుకేసు తీర్పు

ఇద్దరికి 5 యేండ్ల కఠినశిక్ష

సూరత్, డిసెంబరు 14:—

సూరత్ బాంబుకేసులో సెషన్సుజడ్జి యం. సి. షాగారు జూరీ అభిప్రాయంతో ఏకీభవించి ముద్దాయి హరుభాయి కపంజీ జరీవాలా అనునతనికి బాబుతరవ్ నరోత్తం పరిస్ లోహార్ అనునతనికి చెరీ అయిదేండ్ల కఠినశిక్ష విధించారు. ఇతర 15 మంది ముద్దాయిలను నిర్దోషులని వదిలివేశారు. 13 మందిని అలా వదలివేసినవారిలో పోలీసులు దేశరక్షణ నిబంధనలక్రింద మళ్లీ అరెస్టు చేశారు.

దాడిలో మృతులైనవారి శవాల అంత్యక్రియల ఏర్పాటు

కలకత్తా, డిసెంబరు 14:—

విమానదాడియందు హతులయినవారి శవాలకు ప్రస్తుతం మొదట పోలీసువిచారణజరిగి తరువాత వారు వాటిని కార్పొరేషనుకు అంత్యక్రియలకై ఒప్పగించేపద్ధతి అమలులో నున్నది. కాని యీ పద్ధతివల్ల ఆలస్యమగుచున్నందున అట్టి ఆలస్యము తగ్గించేందుకు ప్రస్తుత ఏర్పాట్లను మార్చుటకు బెంగాలుప్రభుత్వం యోచియున్నట్లు తెలుస్తున్నది.

శ్రీ బొమ్మాశేషరెడ్డిగారి పెరోలు

నెల్లూరు, డిశంబరు 14:—

శ్రీ బొమ్మా శేషారెడ్డిగారి పెరోలు గడువు డిసంబరు 15 తేదీనుండి మరి ఒక నెల రోజులు పొడిగించబడినది.

కాకినాడలో ఇళ్ల సోదాలు

కాకినాడ, డిశంబరు 14:—

మొన్న సాయంకాలం పోలీసువారు టాగూరు లాడ్జిలోనున్న తూర్పు గోదావరి జిల్లా జాతీయ విద్యార్థిసంఘ ఆఫీసు కార్యదర్శియైన శ్రీ కె. గంగాధరరావుగారి గదిని పట్టణజాతీయ విద్యార్థిసంఘ కార్యదర్శి ఎ. కామేశ్వరరావుగారి గదిని సోదాచేసిరి. నిషిద్ధ వాఙ్మయం ఏమీదొరకలేదు.

చదివి ఉచితంగా వాడి చూడండి!
ప్రొఫెసర్ జేమ్సు ఎలక్ట్రోటానిక్ పెరల్సు (రిజిష్టర్డు)
ఉచితంగా వాడి చూడండి.

నరాల బలహీనత, గుండెదడ, తల తిరుగుట, గుండెలోపోట్లు, కుక్రనష్టము, పల్చని రక్తము, నడుమునొప్పి, ఆకలి లేకపోవుట, యిత్యాది చిహ్నాలేమన్నా మీకు కనిపించిన ప్రొఫెసర్ జేమ్సు ఎలక్ట్రోటానిక్ పెరల్సు (రిజిష్టర్డు) ఉచితప్యాకెటికి పోస్టేజికి గాను వాల్లజాల స్టాంపులుపంపి తె

కావలెను

చిత్తూరు, కడప, అనంతపురం, కర్నూలుజిల్లాలలో పనిచేయుటకు ఒక ఏజన్సీల ఇన్‌స్పెక్టరు కావలెను. మంచి వరుమానము, ప్రయాణఖర్చులు, బత్తా యివ్వబడును. పూర్వానుభవము మిక్కిలి అవసరము. ఇతరయోగ్యత లన్నియు కలిగియుండిన రెడ్డికులస్థులకు ప్రాధాన్య మివ్వబడును.

న్యూ ఇండియా అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

పోస్టుబాక్సు నెం. 270, మద్రాసు

నవలలు-నాటకములు-కథలు-

నవల అనిన ఒకని జీవితమును రసవంతముగావర్ణించునది. నాటక మనిన ఒకని-జీవితమున చమత్కారముగా చూపించునది. కథ అనిన ఒకని జీవితమునందలి రమ్యమైన ఒక ఘట్టమును విడమర్చి చెప్పునది. సరస్వతీ గ్రంథమండలివారి 45 నవలలు, 11 నాటకములు 25 కథల పుస్తకములు ఇందుకు పేరుపడినవి. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి

పాత్రుడుగారి బాలసంజీవిని

లివర్, స్ప్లీన్ జబ్బులను నివారించును.

డాక్టరు పిల్లాపాపయ్యపాత్రుడు & బ్రదర్,

నెం 7, సారంగపాణి కోయిల్ యీస్టుస్ట్రీటు, కుంభకోణము. | తిరుచినాపల్లి బ్రాంచి 18, అండార్ వీధి, తెప్పకుళం

డిఫెన్సుసర్వీసులకు రెక్రూటింగు

రాయల్ ఇండియన్ నేవీ, ఇండియన్ ఆర్మీ, ఇండియన్ ఎయిర్ ఫోర్సు.

మీరు ఇండియన్ ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్సులో చేర నభిలషించువో, ఈ దిగువ తెలిపిన రెక్రూటింగు ఆఫీసరులకు, దరఖాస్తు చేసుకొనుడు. వారు మీకు తగిన సలహా, ఫోటోగ్రాఫు తెల్పుదురు. పై సర్వీసులలో చేర నభిలషించువారెవరైనా మిమ్ముల నడిగినచో, ఈ ఆఫీసరులకు దరఖాస్తు చేసుకొనమని సలహా యివ్వండి. యెటువంటి హోదా గలవారికి మంచి ఆదాయకరమైన విద్యావంతులకు మంచి ఉద్యోగాలు గలవు.

హెడ్‌క్వార్టర్సు రెక్రూటింగుఆఫీసరు, కారన్‌వాలిస్ బారక్సు, బెంగుళూరు

అసిస్టెంటు రెక్రూటింగు ఆఫీసరు, కారన్‌వాలిస్ బారక్సు, బెంగుళూరు
ఎక్స్ట్రా అసిస్టెంటు రెక్రూటింగు ఆఫీసరు, సేలం, కృష్ణగిరి, కడపూరు

అసిస్టెంటు రెక్రూటింగు ఆఫీసరు, 15, ఆఫీసర్సు లైన్సు, వెల్లూరు.
ఎక్స్ట్రా అసిస్టెంటు రెక్రూటింగు ఆఫీసరు, పోలూరు, చెంగల్‌పట్, మద్రాసు

అసిస్టెంటు రెక్రూటింగ్ ఆఫీసరు, అంబిపట్టిహౌస్, దిండిగల్‌రోడ్డు, తిరుచినాపల్లి
ఎక్స్ట్రాఅసిస్టెంటురెక్రూటింగుఆఫీసరు, తంబారూరు, నాగపట్నం, అరియలూరు, కరూరు.

అసిస్టెంటు రెక్రూటింగు ఆఫీసరు, సి. ఎం. ఎస్ మిషన్ కాంపౌండు, దోర్నకల్ మిషన్, బెజవాడ
ఎక్స్ట్రా అసిస్టెంటు రెక్రూటింగు ఆఫీసరు, ఏలూరు, నరసారావుపేట, గుంటూరు

అసిస్టెంటు రెక్రూటింగు ఆఫీసరు, రేస్‌కోర్సు రోడ్డు, కోయంబత్తూరు.
ఎక్స్ట్రా అసిస్టెంటు రెక్రూటింగు ఆఫీసరు, పొల్లాచి, ఈరోడు, ఎర్నాకులం, ట్రిచూరు, కూనూరు

అసిస్టెంటు రెక్రూటింగు ఆఫీసరు, ఆర్ ఐ ఎ ఎస్.సి లైన్సు, కన్ననూరు
ఎక్స్ట్రాఅసిస్టెంటురెక్రూటింగుఆఫీసరు, మెంగుళూరు, కాలికట్, మంజేరి

అసిస్టెంటు రెక్రూటింగు ఆఫీసరు, రంగావిలాస్, ట్రంకురోడ్డు, కడప.
ఎక్స్ట్రా అసిస్టెంటు రెక్రూటింగు ఆఫీసరు, నంద్యాల, కర్నూలు, ప్రొద్దుటూరు

అసిస్టెంటు రెక్రూటింగు ఆఫీసరు, ఎమిల్‌రాక్ బిల్డింగులు, పాలంకోట, తిరునల్వేలి.
ఎక్స్ట్రా అసిస్టెంటు రెక్రూటింగు ఆఫీసరు, టెంకాశి, తూత్తుకూడి, క్విలన్, త్రివేంద్రం, కొట్టాయం

అసిస్టెంటు రెక్రూటింగు ఆఫీసరు, మీనాక్షివిలాస్, మారియమ్మన్, తెప్పాకులం, మదురై
ఎక్స్ట్రా అసిస్టెంటు రెక్రూటింగు ఆఫీసరు, దిండిగల్, విరుదునగరం, శివగంగ

అసిస్టెంటు రెక్రూటింగు ఆఫీసరు, ఆంధ్ర ఇంజనీరింగ్ వర్క్సు బిల్డింగు, విశాఖపట్టణం.
ఎక్స్ట్రా అసిస్టెంటు రెక్రూటింగు ఆఫీసరు, విజయనగరం, కాకినాడ

అసిస్టెంటు రెక్రూటింగు ఆఫీసరు, నెం.24, బళ్లారి కన్‌టోన్‌మెంటు, బళ్లారి.
ఎక్స్ట్రా అసిస్టెంటు రెక్రూటింగు ఆఫీసరు, హోస్పేట, అనంతపురం, హిందూపురం

అసిస్టెంటు రెక్రూటింగ్ ఆఫీసరు, సి ఏ ఎం హైస్కూల్ హాస్టల్ బిల్డింగు, నెల్లూరు
ఎక్స్ట్రా అసిస్టెంటు రెక్రూటింగు ఆఫీసరు, కావలి, గూడూరు, చిత్తూరు, మదనపల్లి



ఏ గంటలోనైనా సరే! 10 నిముషములలో

నారిడాస్

అన్ని నొప్పులను నిర్మూలించును

13 వ ఆంధ్ర రాష్ట్ర సహకార మహాసభ

డిసెంబరు 27-28 తేదీలలో రాజంపేటలో జరుగును

[మా విలేఖరులద్వారా]

రాజమహేంద్రవరము, డిసెంబరు 14 — 13 వ ఆంధ్రరాష్ట్ర సహకారమహాసభ రాజంపేటలో, డిసెంబర 27-28 తేదీలలో బోర్డు హైస్కూలు ఆవరణయందు, ఆచార్య శ్రీ మామిడిపూడి వేంకటరంగయ్యగారి అధ్యక్షతక్రింద జరగును.

సర్ యస్ గోపాలస్వామి అయ్యంగారు సభా ప్రారంభోత్సవమును జరుపుదురు. వ్యవసాయిక, గృహపారిశ్రామిక వస్తుప్రదర్శన ప్రారంభోత్సవమును శ్రీ యం యల్ నారాయణస్వామిగారు జరుపుగురు.

డిసెంబరు 26 వ తేది మధ్యాహ్నము 2 గంటలకు రాయలసీమ మండల ప్రదర్శనమును అడ్వయిజరు టి ఆప్టిను గారు జరుపుదురు.

వ॥ గో॥ జిల్లా మహిళాసభ

నవుమూరు, డిసెంబరు 10 — భీమవరంతాలూకా నవుమూరులో ఈ నెల 24, 25 తేదీలలో జరగనున్న వ॥ గో॥ జిల్లా మహిళాసభ ఆహ్వాన సంఘం శ్రీమతి సంకు లక్ష్మీకాంతమ్మగారు అధ్యక్షురాలుగను, యార్లగడ్డ రత్నమ్మగారు కార్యదర్శిగాను, రాయన బాపమ్మ, వోరుగల్లి వెంకాయమ్మ, యార్లగడ్డ సూర్యకాంతంగార్లు కార్యవర్గసభ్యులుగను ఎన్నుకోబడిరి. శ్రీమతి మానికొండ సూర్యావతిగారు మహాసభ అధ్యక్షులుగ ఎన్నుకోబడిరి. శ్రీమతి కొ. అచ్చమాంబ, ముట్నూరి చుక్కమ్మ, జాస్తి సీతామహాలక్ష్మమ్మగార్లు మహాసభలో పాల్గొనెదరు.

నిడదవోలు

డిశంబరు 13 — నేటి సాయంకాలము శ్రీ డాక్టరు నామర్తి వెంకటాచలంగారు నూతన వైద్యాలయ ప్రారంభోత్సవ సందర్భమున, పురప్రముఖులకు విందు నొసంగిరి. సభకు శ్రీ డాక్టరు ఎస్ రామదాసుగారు అధ్యక్షత వహించిరి.

ధర్మవరము

డిసెంబరు 11 — ఇచట అనంతపురంజిల్లా ఫామిక్ కలెక్టరుగా నుండిన శ్రీ ఎన్ ఎస్ అరుణాచలముగారు మద్రాసునకు సివిల్ సప్లయి డిప్యూటి కమిషనరుగా నియమింపబడి యనటికి వెళ్లు సందర్భమున నిన్న సాయంకాలము ఇచట అధికారవర్గము వారు విడ్డోకులవిందు జరిపిరి. నిన్నసాయంకాలమే వారు గుత్తికి బెడలిరి.

కోలవెన్ను

డిసెంబరు 13 — పర్వతనేని వెంకటకోటయ్య మెమోరియలు చెడనుడు పోటీ పందెములు జనవరి మొదటివారమున బెజవాడతాలూకాకోలవెన్నులో జరుగుననియు, పోటీదారులు తమ దరఖాస్తులను కోలవెన్నులోని శ్రీ కృష్ణదేవరాయల ధర్మ పుస్తక భాండాగార కార్యదర్శి పేరట డిసెంబరు 25-వ తేదిలోపుగ పంపవలెననియు కార్యదర్శి వ్రాయుచున్నారు.

బళ్లారి

డిసెంబరు 8 — స్థానిక పురపాలకోన్నత పాఠశాలోత్సవములు జయప్రదముగా రెండు దినములు జరిగెను. పాత విద్యార్థి దినమునకు శ్రీ రాజారావుగారు అధ్యక్షత వహించిరి. మరుసాడు జరిగిన పాఠశాల దినమునకు జిల్లాజడ్జి మ్యాక్‌గా అధ్యక్షత వహించిరి. మ్యాక్ సతిగారు బహుమతులను పంచిరి. ప్రధానోపాధ్యాయులు కె యస్ కేదారం తమగారు స్కూలునకు ఒకహాలు, హాస్టలు, అవసరమని విజ్ఞాపించిరి.

గుంటూరు

డిసెంబరు 12 — నూతన ఆంధ్ర మెడికల్ పట్టభద్రులకు నిన్న సాయంకాలము శ్రీయుత పి వీరయ్యగారి సతీపతి వింకోసంగిరి. ఆంధ్ర మెడికల్ కళాశాల ప్రిన్సిపాలు మేజరు మెప్పర్డుగారుకూడ హాజరైరి.

ఆంధ్ర విశ్వవిద్యాలయ పట్టప్రదానోత్సవమునకు విచ్చేసిన రెడ్డి పట్టభద్రులకు, రెడ్డి సెనేటు మెంబర్లకు శ్రీవద్ది వెంకటసుబ్బయ్యగారి తులాభార భవనములో స్వాగతమొసగిరి. బి. రామచంద్రారెడ్డిగారు అధ్యక్షతవహించిరి.

బందరు

డిసెంబరు 12: — బందరులోని హిందూ పత్రిక విలేఖరి శ్రీ సుపర్ల వెంకటసుబ్బారావుగారు తమ ద్వితీయపుత్రిక చి॥ సౌ॥ రుక్మిణిని విజయనగరం సంస్థానసర్వీసులోని శ్రీ కొరడపాటి కృష్ణమూర్తి, బి. ఏ. గారి కిచ్చి 10 వ తేది రాత్రి పాణిగ్రహణమహోత్సవము జరిపిరి.

బందరులోని ప్రసిద్ధ డా॥ శ్రీ కస్తూరి సీతావతిరావుగారు తమ ప్రథమ పుత్రిక చి॥ సౌ॥ రాజరాజేశ్వరిని స్థానిక న్యాయవాదిసంఘ ప్రముఖులు శ్రీ వేమూరి చిన్నయ్యరావుపంతులుగారి పుత్రులు శ్రీ నరసింహారావుగారికినిచ్చి 10 వ తేది రాత్రి వివాహము జరిపిరి.

ఉ. వి. జిల్లా ఆంధ్రమహాసభ స్థాపన

(మా విలేఖరుల వద్దనుండి)

శ్రీకాకుళం, డిసెంబరు 13 — తే 12 దీని శ్రీకాకుళం టవునుహాలునందు శ్రీ న్యాయపతి నర్సింహస్వామి పంతులుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగెను.

సభలో విశేషగింగా ఉత్తర విశాఖజిల్లా ఆంధ్రమహాసభను స్థాపింప తీర్మానం గావింప బడెను.

క్రికెటు యోధుడును స్థానిక న్యాయవాదియునగు శ్రీ పలూరి రామారావు పంతులు గారిని జిల్లా ఆంధ్రమహాసభాధ్యక్షులుగను, శ్రీ గోడి చంద్రయ్య నాయుడు గారిని ఉపాధ్యక్షులుగను శ్రీయుత కన్నేపల్లి సత్యన్నారాయణగారిని ప్రధాన కార్యదర్శిగను శ్రీ దంగేటి ముకుందరావు నాయుడుగారిని సంయుక్త కార్యదర్శిగను శ్రీ ఇప్పిలి లక్ష్మీనారాయణ శెట్టిగారిని కోశాధికారిగను, మరికొంతమందిని కార్యవర్గ సభ్యులుగను ఎన్నుకొనిరి.

ఈనెల 19-వ తేది ఈనగరంలో జరుగు ఆంధ్రమహాసభ స్థాయిసంఘ సమావేశానికి తగు ఏర్పాటులు గావింప పై కార్యవర్గం వారు కోరబడిరి. ఈ సందర్భంలోనే సర్ విజయగారి అధ్యక్షతను జిల్లామహాసభ సమావేశంజరుపు ప్రయత్నాలు జరుగుచున్నవి.

బరంపురం మునిసిపలు ఆసుపత్రి క్వినైను దొంగతనం కేసు

బరంపురం, డిసెంబరు 7 — బరంపురం మునిసిపలు ఆసుపత్రిలో గత 28-8-42 తేదీ రాత్రి రు 1500 లు విలువగల 7 పౌండ్ల క్వినైన్ దొంగిలించబడెను. డిస్పెన్సరీ డాక్టరు ఆసు శ్రీ జి కృష్ణమూర్తిగారు మరునాడు ఉదయము తమ స్టోరుగదిలో 7 సీసా చేసిన క్వినైన్ డబ్బాలు పోయినట్లు తెలుసుకొని పంటనే మ్యునిసిపల్ కమిషనరుగారికి రిపోర్టుచేసిరి. కమిషనరుగారు పోలీసువారికి విచారణనిమిత్తము భోగట్టా యిచ్చిరి. పోలీసువారు కేసు దర్యాప్తు చేస్తూ అనుమానంమీద డిస్పెన్సరీకి సమీపంలోనే మెడికల్ ప్రాక్టీషనరుగా వుంటున్న శ్రీ ఎస్ సుబ్బారావు అనువారిని ఎరెస్టుచేసి సెక్షను 411 ఐ పి సి క్రింద చార్జిషీటు దాఖలుచేసిరి. శ్రీ దయానిధి పట్నాయకు డిప్యూటీ మేజస్ట్రేటుగారు కేసు విచారించిరి.

ముద్దాయియైన డాక్టరు సుబ్బారావుగారికిన్ని, మున్సిపల్ డిస్పెన్సరీ డాక్టరు అయిన శ్రీ జి కృష్ణమూర్తికిన్ని విరోధమనియు వృత్తిరీత్యా ఒండొరులకు చిరకాలంగా పడుటలేదనియు, ఆ విరోధకారణమే యీ కల్పిత చోరారోపణకు మూలమనియు డిఫెన్సువాదన.

మాజిస్ట్రేటుగారు డిఫెన్సువాదనను విని ముద్దాయిపై నేరం రుజువుకాలేదని చెప్పి కేసును త్రోసివైచి ముద్దాయిని విడదల చేసిరి.

రొద్దం క్షామనివారణ కేంద్రము

పెనుకొండ, డిసెంబరు 12 — ఈ డివిజన్‌లో రొద్దంగద్ద మాత్రము క్షామనివారణ కేంద్రము పనిచేయుచున్నది. ఈ కేంద్రము యింకను 6, 7, నెలలు జరుగవచ్చును. ఇచ్చట సుమారు 16, వందల కూలీలు పనిచేయుచున్నారు. కూలీలకు, ద్రవ్యరూపకముగా కూలీ యివ్వబడుచున్నది. త్వరలోనే ధాన్యరూపమున యిచ్చుటకు ఏర్పాట్లు గావింపబడునని తెలియుచున్నది.

శ్రీ వెంకట పార్వతీశకవుల షష్టిపూర్తి మహోత్సవము

రాజమహేంద్రవరము, డిశంబరు 14 — కవిరాజహంస శ్రీ వేంకట పార్వతీశ్వకవుల షష్టిపూర్తి మహోత్సవసందర్భమున నిన్న సాయంకాలము శ్రీ నోరి నరసింహశాస్త్రిగారి అధ్యక్షతక్రింద అమృతాంజనీ సభలో బహిరంగసభ జరిగెను. పలువురు కవులు పండితులు ఉపన్యసించిరి.

సభను ముగించుచు సంయుక్త కార్యదర్శి శ్రీ వైదిమర్రి సత్యనారాయణగారు శ్రీయుతులగు బులుసు సాంబమూర్తి, విస్సా అప్పారావుపంతులు, డాక్టరు పాలకోడేటి సుబ్రహ్మణ్యశాస్త్రిగార్ల తోడ్పాటులవలన ఉత్సవము జయప్రదముగా ముగిసెనని తెల్పిరి. నిన్న సాయంకాలము ఉత్సవసందర్భమున సంగీతకళాపీఠి శ్రీ ద్వారం వెంకటస్వామినాయుడుగారి సంగీత కచ్చేరి జరిగెను. ఉత్సవసందర్భమునసే సామర్ల కోట శ్రీ వాణీనాట్యమండలివారు నిన్న రాత్రి "ఆంధ్రశ్రీ" అను నాటకమును ప్రదర్శించిరి.

షష్టిపూర్తి ఉత్సవమునకు అధ్యక్షత వహించిన శ్రీ కొంటి వేంకట రామమూర్తి పంతులుగారికి స్థానిక హిందూసమాజ సభ్యులు నిన్న సాయంకాలము సమాజ ఆవరణలో అల్పాహారవిందు నొసంగిరి.

చెన్నపురి ఆంధ్ర మహిళాకళాశాల విద్యార్థినులకు, వారి నాయకురాలగు శ్రీ దుర్గాబాయమ్మగారికి నిన్న ఉదయము స్థానికవర్తన సంఘమువారు అల్పాహారవిందు నొసంగిరి.

ఆంధ్రమహాసభ కార్యదర్శులు

ప్రాంతీయ కార్యాలయములు

చెన్నపురి, డిసెంబరు 14 — సర్ విజయరాగారి అధ్యక్షతను 12 వ తేదీ పుష్‌ల్యాండ్సులో జరిగిన ఆంధ్రమహాసభకార్యవర్గ సమావేశములో కార్యదర్శుల విధులను వివరించుచు ఒక తీర్మానము గావింపబడెను. దాని ప్రకారము జనరల్ సెక్రటరీ హరిసర్వోత్తమరావుగారు చెన్నపురి స్థానిక వ్యవహారములు రాష్ట్రేతరాంధ్ర వ్యవహారములు దిద్దుకొని కార్యవర్గము స్థాయిసంఘమువారు తీర్మానించిన ప్రకారము యీ కార్యముల నమలుజరపవలెను.

శ్రీ వి పున్నయ్యశాస్త్రిగారు (సంయుక్త కార్యదర్శి) తమ కార్యాలయము గుంటూరులో నుంచుకొని ఈ తరహా సర్కారులు, నెల్లూరుజిల్లాయందు వ్యవహారములు చూచుకొనవలెను. శ్రీ ప్రకాశరావు వంకటసుబ్బారావుగారు బళ్లారికేంద్రముగా నుంచుకొని రాయలసీమ మండలములందలి వ్యవహారముల చూచుకొనవలెను. ఇందు ఎవ్వరు చేసిన కార్యమునకైనను అధ్యక్షులు సామాన్య కార్యదర్శి, సంయుక్త కార్యదర్శులు, కోశాధికారి గూడా బాధ్యులై యుందురు.

పూనా లా కాలేజి ఆంధ్ర సంఘం

పూనా, డిశంబరు 8 — పూనా లా కాలేజి ఆంధ్రసంఘ సమావేశము శ్రీ చామర్తి వెంకట్రావుగారి అధ్యక్షతక్రింద జరుపబడి ఈ క్రిందివారు నూతన వత్సర కార్యనిర్వాహక వర్గమునగ ఎన్నుకోబడిరి.

శ్రీ అట్లూరి రామారావుగారు, అధ్యక్షులు, కాశీవిశ్వనాథరావుగారు, ఉపాధ్యక్షులు, చామర్తి వెంకట్రావుగారు, కార్యదర్శి, ఎస్ రామచంద్రారెడ్డి, సహాయకార్యదర్శి.

అధ్యక్షులు వి రామారావుగారు ఆంధ్ర రాష్ట్రావశ్యకతను గురించి, వంగరాష్ట్రములోని కరువు నివారణ విషయమై విద్యార్థుల కర్తవ్యాన్ని గురించిన్ని మాట్లాడిరి. అల్పాహారవిందుతో సభ ముగింపబడినది.

పూనా నగరానికి గానరాకోవిదుల నెవరినైనా ఆంధ్రదేశమునుండి ఆహ్వానించి సంగీతసభలు జరపాలని సభవారు తీర్మానించారు.

నెల్లూరు మండలోపాధ్యాయ పండిత పరిషత్తు

బుచ్చిరెడ్డిపాలెం, డిసెంబరు 7 — నెలూరులోని శ్రీ వేంకటగిరి రాజాగారి కళాశాలాభవనమున శ్రీ ధరణికోట వేంకట సుబ్బయ్యగారి అగ్రాసనాధిపత్యమున నెల్లూరుమండల ఉపాధ్యాయ పండిత పరిషత్తుసమావేశం జరిగినది. అందు శ్రీ ధరణికోట వేంకటసుబ్బయ్యగారు అధ్యక్షులుగను, శ్రీ చతుర్వేదుల సూర్యనారాయణశర్మగారు కార్యదర్శిగను, శ్రీ సంగంపల్లి నారాయణశర్మగారు సహాయకార్యదర్శిగను, శ్రీ పిన్నంరాజు వేంకటసుబ్రహ్మణ్యశర్మ, శ్రీ స్వయంపాకుల ఆదిశేషయ్య, శ్రీ కాసాపకుల ఆనంతరామశాస్త్రి, శ్రీ గాడేపల్లి సుబ్రహ్మణ్యశాస్త్రిగారలు కార్యనిర్వాహక సభ్యులుగను ఎన్నుకొనబడిరి. ప్రధాన పరిషద్ధ్యక్షులుగ శ్రీ ముల్లాది సూర్యనారాయణశాస్త్రిగా రుండవలయునని సూచింపబడెను. ప్రధాన పరిషత్తునకు కార్యనిర్వాహకసభ్యులుగ ఈ యుపసంఘ కార్యదర్శి శ్రీ చతుర్వేదుల సూర్యనారాయణశర్మగారును, శ్రీ పల్లెకొండరంగయ్యగారును ఎన్నుకొనబడిరి.

ఉపాధ్యాయ పండిత పరిషత్తు వార్షిక సమావేశం ఏర్పాటులు

కావలి, డిసెంబరు 12 — ఈ సంవత్సరమొక్క కార్యనిర్వాహక వర్గ సమావేశము 12-వ తేది కృష్ణాజిల్లా గుడివాడ హైస్కూలులో జరిగెను. పరిషదుపాధ్యాయులు శ్రీ జంపాల వెంకటనరసింహముగారు అధ్యక్షతవహించిరి.

13 వ పరిషన్మహాసభ, గుడివాడలో 1944 జనవరి 22, 23 తేదీలలో జరుగుటకు తీర్మానించబడెను.

మహాసభాధ్యక్షులుగా శ్రీయుత లక్కరాజు సుబ్బారావు పంతులు బి. ఏ. బి. యల్. (ఆంధ్రవిశ్వవిద్యాలయ తాత్కాలికోపాధ్యక్షులు) గారు ఎన్నుకొనబడిరి.

రాజకీయ ఖైదీల విడుదల

రాజమహేంద్రవరం, డిశంబరు 14: — డిఫెన్సు ఆఫ్ ఇండియా రూలు క్రింద బంధింపబడిన శ్రీయుతులు కట్టూరి సత్యనారాయణ, గరికపెట్ల వీరభద్రరావు, కేశిరాజు అప్పారావుగార్లు తమ శిక్షకాలము అనుభవించి ఆలిపురం కొంపు జైలునుండి విడుదలయై వచ్చిరి.

బంగారు వెండి ధరలు

చెన్నపురి, డిసంబరు 15: — 1-0 రూ.

పవరను 1-కి	(తోకు ధర)	51-0-0
పవరను 1-కి	(దిల్లర ధర)	51-4-0
పెట్లా బంగారు	(తులం)	73 0-0
గోల్డు మూసా తు 1-కి		72-4-0
సీమ వెండి తులము 100-కి	(రొడి)	115 0-0
వెండి తులం 1-కి		1-2-9

R.

ఇదివరకే ఒకమాసము క్రితము బియ్యము నిలవయుండగా, రేవను తీసికొనవచ్చునని గృహస్థజనులకు హెచ్చరిక చేయడమైనది.

ఆవిధంగా రేవన్ తీసికొన్నయెడల, అది 1943 ఎస్సెన్షియల్ ఆర్టికిల్సు రెస్ట్రిక్టెడ్ ఎక్స్‌పోర్టు ఆర్డరుక్రింద నేర మగును.

విశ్వాసము పురిగొల్పు యథార్థసంగతులు

ఇరవది మూడవ త్రైవార్షిక అంచనా నివేదికవల్ల

మరణముల అనుభవములో మంచి అభివృద్ధి.

ఖర్చుల దామాయిషాలో తగ్గుదల గోచరించినవి.

కంపెనీ అప్పులను 8% వడ్డీ చొప్పున అంచనా వేయగా త్రైవార్షికానికి నికరలాభాలు రూ. 1,50,88,092 అందువల్ల పాలసీదారుల రిజర్వులు రూ. 54 లక్షలకు పెరిగినవి.

డిక్లేరు చేయబడిన బోనసులు

పూర్తి జీవిత ఫీమా పాలసీలకు రూ. 1000 లకు సంవత్సరానికి రూ. 12-8-0.

ఎండోమెంటు ఆస్యూరెన్సుపాలసీలక్రింద రు. 1000 లకు సంవత్సరానికి రూ. 10-0-0 లు.

ఓరియంటల్

గవర్నమెంటు సెక్యూరిటీ లైఫ్ అస్యూరెన్సు కం॥ లిమిటెడ్.

స్థాపితము. 1874. హెడ్డాఫీసు : బొంబాయి.

బ్రాంచి ఆఫీసులు:-ఓరియంటల్ బిల్డింగ్సు, ఆర్మీనియన్ వీధి. జి.టి. మద్రాసు. "గ్రేస్ విల్లా", స్టేమన్ రోడ్డు, గుంటూరు.

ఫ్యాక్టరీ - "తిరుచినాపల్లి" Telegrams: "Santha" Trichinopoly.

ఒరిజినల్

శాంతా వజ్రములు

మిక్కిలి ప్రకాశమైనవి

రిజిస్టర్డు రిజిస్టర్డు

నెం. 61228 రు నెం. 61228 రు

కమ్మల్ సైజు కమలం 1-కి రు. 1-2-0 జేపరిసైజు కమలం 1-కి రు. 0-14-0

కమ్మల్ సైజు **రాయల్ స్టార్ వజ్రములు** జేపరిసైజు

కమలం 1కి రు. 1 కమలం 1కి అణా 12

రాళ్లుపెట్టిన నగలు ఆర్డర్లు బట్టి చేసి ఇవ్వబడును. బయటూరు ఆర్డర్లు వెంటనే గమనింపబడును.

ప్రొప్రయిటరు:— వి. పి. నరసిమ్మలు నాయుడు, పరాపు వ్యాపారం, పెద్దబజారువీధి, తిరుచినాపల్లి.



మూడు ఏండ్ల క్రితము తయారుచేయుటకు ఆరంభించిన దగ్గరనుంచీ టి. వి. యస్. గాస్ ప్లాంట్ల అమ్మకము 4000ల వరకు ప్రాకినది. ఇది—స్వరూప నిర్మాణములోగల ఉత్కృష్టత, పనిచేయడములోగల పొదుపు—మాటలేవీ, రుజువు చేయలేనంతగా వీటిని పై అంశమే రుజువుచేసినది. మోటారులకు అయే ఖర్చులు తగ్గించి. కావలసినంత సంచార స్వాతంత్ర్యాన్ని యిస్తూ నేడు టి. వి. యస్. యూనిట్లు ప్రయాణికులు—నరకుల—రవాణాకును, వందలకొలది స్వంత మోటారు దారులకును కావలసినంతగా అమోఘమైన సేవచేస్తూవున్నవి.

టి. వి. యస్. డిజైనులో అధునాత్యమైన శిల్పాభివృద్ధి యిమిడివున్నది.

ప్రత్యేకాంశాలు

- స్టార్టింగ్ సులభం: — ఇతర వాటికన్న చాలా తక్కువకాలం పడుతుంది.
- ట్రిపుల్ ఫిల్టరేషన్: — మరియే యితర యూనిట్లూకూడా పనిపోయి లేనంతగా గాసును శుభ్రంచేస్తుంది.
- ఉచిత సహాయం: — ఇండియా అంతటా రిజిస్ట్రియ్యబడ్డ అందరికీ ఉచితంగా యీ పనిపాయం పొందవచ్చు.
- బరువు తక్కువ: — బరువు చాలా పంచివట్టుగా అన్ని వైపులా సమానంగా వుంటుంది. పైన్లు అరగడం తగ్గిస్తుంది. బ్రేకు పనిపాయాన్ని యెక్కువ చేస్తుంది.
- నీటైన స్వరూపం: — రెండు వైపులా నాణేనమానంగా వుండే మర్యాదైన ఆకారం.

దీని పనితనాన్ని ఉపయోగాన్ని చూపమని డిమాన్స్ట్రేటర్లని అడగండి.

ప్రొడ్యూసర్ గాస్ మోడల్సుకొనే ముందు

T·V·S

టి. వి. యస్. యూనిట్ల గురించి యోచన చేయండి (డాక్టరు, లారీలకు ఉపయోగపడేవి)

టి. వి. సుందరం అయ్యంగార్ అండ్ సన్స్ లిమిటెడ్,

T. V. S.-K.-5 TG. మదురై అండ్ మదరాస్

లకోటా ప్రశ్నలు

5 ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి సీలుతో పంపిన నేమిమీమాచే ఫలితములు వ్రాసి మీసీల్డ కవరుసహా పంపుటకు రు 1/12/- పంపిన ఫలితం నలభైరూ రు 2
పండిత నేమాని సోమేశంశర్మ, కాకినాడ

మలోలినా

మలేరియా, కాలఅజార్, అస్వస్థత, ప్లీహము వచ్చు పురాణజ్వరము, లివర్, జ్వరము ఉబ్బరము, కామెర్లు వగైరాలకు దివ్యమైన ఔషధం. క్వినైన్ వలె దీనివల్ల దుష్ఫలితములు కలుగవు. జ్వరాన్ని, జ్వరాలకు కారణాలను త్వరలో పారగొట్టును. మలేరియా జ్వర పీడితులను గర్భిణీస్త్రీలు కూడ వాడవచ్చును.
RAYMANN LABORATORIES,
Post Box No. 12210 Calcutta.
సోలడిస్ట్రిబ్యూటర్లు: లివరైట్సు కంపెనీ, (2) తణుకు, పశ్చిమగోదావరిజిల్లా.

6000 నయమైనవి
టాన్ సి నాల్
గొంతుకండలను ఆపరేషన్ లేకయే నయంచేయును
అన్నిమందులషాపుల్లో అమ్మబడును.
TONSINOL FOR TONSILS
టాన్‌సినాల్ లేబరేటరీ,
జి. టి. మద్రాసు.

ఇండియన్ గ్లోబ్
ఇన్సూరెన్సుకంపెనీ లిమిటెడ్
(హెడ్డాఫీసు: బొంబాయి)
జీవితము, అగ్ని, నావిక, ప్రమాదం వగైరాల భీమా
అకస్మాత్తుగా మరణములపై లోన్ ఏజన్సీలకు దరఖాస్తులు కోరబడుచున్నవి.
బ్రాంచి ఆఫీసు:
310/11, లింగిచెట్టివీధి, మద్రాసు.
బ్రాంచి సెక్రటరీ:
త్రికందాస్ పి.వి.జి.

సౌత్ ఇండియా
కో-ఆపరేటివ్ ఇన్సూరెన్సు సొసైటీ, లి॥
హెడ్డాఫీసు: మద్రాసు.
ఆఫరులు
పాలసీదారులకు శాంతి, వారిఆదాయానికి పూచీ.
ప్రతినిధులకు అభ్యుదయకర మైన స్వతంత్ర జీవనమునకు మంచి అవకాశం.
అందరి అవసరాలకు, వీలులకు సరిపోవు పాలసీలు కలవు.
వివరములకు వ్రాసి తెలిసికొనగోరెదము.



సంపాదకలేఖ

తిరుపతి ప్రాచ్యపరిషత్తు - తెనుగుకు జరుగుచున్న అన్యాయం

ఆంధ్రపత్రికాసంపాదకులకు: —

అర్యా!

తిరుపతి ప్రాచ్యపరిషత్‌లో ఆంధ్రభాషకు అన్యాయము జరుగుచున్నదని చెప్పుటకు కష్టముగా నున్నది. ఆంధ్రభాష అభివృద్ధికొరకై నిజాము ప్రభువు శ్రీమా. రామకృష్ణకవి గారిని సంస్కృతములో రిసర్చి చేయుటకు నియమించి యున్నది. ఆంధ్రకవులలో ప్రఖ్యాతి వహించిన శ్రీ వేటూరు ప్రభాకరశాస్త్రి గారు ప్రస్తుతం పరిశోధనకార్యము చేయుచు లేదనియు, కళాశాలలో తెనుగు ఉపాధ్యాయులుగా నియమింపబడిరనియు తెలియుచున్నది.

ఒక ఆంధ్రుడు.

12 వ శతాబ్దపునాటి విగ్రహాలు

1-వ పేజీ తరువాయి

శివాలయములకు ముందు కట్టియుండు కల్యాణ మండపములలో శివ, కేశవ భేదము పాటింపక పెక్కుబడిన విగ్రహములతోను, బంధనములతోను నిండియున్న శిలాప్రతిమలు చేటికిని ఈ ప్రాంతములో కొదవలేదు. ఈ శిలాస్తంభములు పూర్వము ఈ గ్రామమందు ఎవ్వరు ఏ ప్రదేశమందు కొరికిపెట్టియు తెలియదుగాని ప్రస్తుతం ఈ గ్రామమందుగల శ్రీ సోమేశ్వరస్వామి ఆలయప్రాకారంలో విడిగా నున్నవి. ఇట్టి శివలింగములు ఈ ప్రాంతమందు సహస్రాన్ని కూడా గలవని చెప్పుదురు.

ప్రభువులందరు శైవులు

ఈ గ్రామమందు దొరికిన శిలాశాసనము మూలమున యిచ్చటి ప్రభువులున్న, ప్రజలున్నూ కూడా శైవారాధ్యులై యుండిరని తెలుస్తున్నది. దాసోర్యచరిత్రకర్తయిన శ్రీధరదాసు స్వామి. దరిమిలాన 12, 13 శతాబ్దములందు ఇక్కడి చక్రవర్తులుగా పరిపాలించిన ఇందుశేఖరుడు వీరపుమాగులు మహాదేవుడు శైవమతావలంబకులే. వీరికాలమందే సమర్పింపబడిన (శాలివాహన శకము 1199, 1326 శతాబ్దములు) శిలాశాసనముల మూలమునను, యిచ్చట గల మహాదేవేశ్వరాలయమునకు భక్తులచే నొసంగబడిన దానములు కానుకలన్నిటినుకూడా ఈ పురప్రభువులు శైవసంబంధికు శైవులు తెలియుచున్నది. (ఈ చరిత్రాంశములను గ్రామస్థులగు శ్రీ సూరి రాజగోపాలంగారు మా ప్రతినిధికి తెలియచేసిరి.)

ఇప్పుడు దొరికిన శైవశిలింగము ఈ గ్రామమందుగల కోటదిబ్బలలోని దక్షిణ భాగమునందుగల కిబ్బను పాటిమట్టినిచి త్తమై త్రవ్వుచుండగా సుమారు ఆరుఅడుగులలోతున ఒక రాతికట్టడమందు దొరకినది. ఈ ప్రదేశమును మొదట త్రవ్వుచున్నప్పుడు దేవాలయమునకు ఉపయోగించు కట్టెపు రాయిగూడ చాలా దొరికెను. ఈ లింగమునైన వివరింపబడినప్రకారం 12, 13 శతాబ్దములనాటి దని ఊహింపబడుచున్నది. ఈ శివలింగము దొరికిన చోటనుడినుంటట్టుమహాస్త్రీ అమెకుమారులు బంగారాజు, సెంకట్రావు, జాయింటు పొలమైయున్నది. ఈ శివలింగము చుట్టూ ఈ ఆసామీలు త్వరలోనే గుడి కట్టించి, యాత్రికులకు సదుపాయములకలగ జేయతగిన ఏర్పాటులు చేయుచున్నారు.

నమ్మకమైన, గుణవంతములైన, సమస్త ఆయుర్వేద ఔషధములు దొరకు స్థలము:
శ్రీ కృష్ణ ఆయుర్వేద ఫార్మసీ,
హెడ్డాఫీసు: ఏలూరు.
కేలలాగు, సలహా ఉచితము.

ఈడెను ఉపన్యాసం

1-వ పేజీ తరువాయి

వుంటున్నదని భావించరాదు. జపానుతో యుద్ధం కానూ, యుద్ధానంతర సమస్యపరిష్కారంలోనూ ఏకీభావంతో రాజ్యత్రయం పనిచేయవలసి వచ్చినందుకు నేను సూచన చేస్తోన్నాను.

రాజ్యత్రయ సన్నిహితత్వం

"లీగ్ ఆఫ్ నేషన్స్ దర్శలఫలితంగా, ఇక మీద రాజ్యత్రయం చేయబోయే ప్రతి వ్యూహంలోనూ అతి సన్నిహితమైన సమాలోచనల ప్రతిబింబం కనిపిస్తుందంటే నమ్మండి.

"అనేకపంథాలు ఇదివరకు యుద్ధంలో ఏకీభవించి కృషి చేసిన రాజ్యములు యుద్ధానంతరం విడిపోవడం జరిగింది. ఈ పర్యాయం ఇటువంటి అదేవిధంగా జరుగవలెనని మన శత్రువులకు అభిప్రాయం. కాని అవిధంగా జరగదు, జరుగనుకి అని అపంథిక.

ఇటలీ సలహాసంఘం

"ఇటలీ వ్యవహారాల సమాలోచనకు మిత్రత్రయం కోయిరో, పెహ్లగానుల సభల అనంతరం ఏర్పాటైన సలహాసంఘం చక్కగా పనిచేస్తున్నదని అందులోని ప్రతి సభ్యుడు నాతో చెప్పినాడు. అదేవిధంగా యూనైటెడ్ నేషన్స్ సమాలోచనసంఘం కూడా నేను ఆరంభసమావేశం జరిపి నిర్విఘ్నంగా కార్యక్రమానికి దిగుతుంది."

పిమ్మట టర్కీ అధ్యక్షునితో జరిగిన సంప్రదింపుల వృత్తాంతం చెప్పి, బ్రిటన్‌తో సలహా అమెరికా రష్యాలతో గాఢమైన మైత్రి టర్కీకి చేకూరిందని టర్కీ ప్రభావేనిప్రకటన అత్యంత ముఖ్యమైనదని ఈడెను త్రి ప్రసంగించినాడు.

రాజ్యత్రయ సర్వాధికారం?

ప్రపంచంపై రాజ్యత్రయం సర్వాధికారం చలాయించవలసిన అని దేశములన్నీ రాజ్యత్రయం విముక్తి చేయవలసిందే ఈడెన్ మంత్రి ప్రకటించినాడు.

లెబనాన్ సమస్య విషయమై ఈడెన్ మాట్లాడుతూ: లెబనాన్ జాతీయవాదులు కోర్కెలతో ఇంగ్లండుకు సానుభూతి కద్దు. అంతేగాక మధ్యప్రాచ్యంలో యుద్ధసన్నాహ స్వరమోర సందర్భంలో లెబనాన్ ప్రముఖస్థానం వహించివున్నది. ఈ రెండు కారణాలచేత లెబనాన్‌లో బ్రిటను శ్రద్ధవహించివున్నది. త్వరలో సమస్య పరిష్కారం కాగలదని సూచనలు కనుపిస్తున్నవి.

యుగోస్లావియా గొడవ

"యుగోస్లావియాలో మార్షల్ టీటో శత్రుగ్రస్తుల గోరిల్లాదళాలు శత్రువును తీవ్రంగా పోరాడుతున్నవి. బ్రిటిషు, రష్యన్ మిలిటరీ ప్రతినిధి సంఘములు ఆదరాభిమానులతోకలసి పని చేస్తున్నవి. రాజ్యత్రయం అన్నివిధములైన సహాయమును టీటోదళములకు చేస్తున్నది. అమెరికా, ఇటలీ, బ్రిటనులకు టీటోపట్ల వైఖరిలో ఏకాభిప్రాయంవున్నది. ఉత్తరోత్తర యుగోస్లావియా ప్రజలే ఆదేశపు రాజ్యాంగ విధానాన్ని నిర్ణయింతురని టీటో ప్రభుత్వం ప్రవాసంలోని పీటర్ రాజుప్రభుత్వం ప్రకటించివున్నవి.

"గ్రీసులో వివిధపక్షములు తమ తమ శక్త్యానుసారం శత్రువును తీరొంటున్నవి. వారిలోవారికి మనస్పర్థలు కొన్ని కలవు. అయినప్పటికీ అని అన్నీ సర్దుకుపోగలవని ఆశిస్తున్నాను.

"బాల్కన్ రంగంలో శత్రుపక్షం చేర్పుతో ప్రచారంసాగించి దేశభక్తులలోని వివిధ కక్షులకు మధ్య పెనుసలాటను పెరిగించడానికి నిరంతరం ప్రయత్నం చేస్తున్నది. కాని ఆ ప్రయత్నములు ఫలించవు"

'ఇటలీరంగంలో మనదే పైచేయి'

ఇటలీరంగంలో ప్రస్తుతం మందగమనం వుండడానికి కారణం మిత్రరాజ్యములది పైచేయి కాకపోవడం కాదని ఈడెన్ మంత్రి చెప్పినాడు. కోస్తానండి కోస్తావరకు పర్వతపంక్తులవ్యాప్తి, మన్నమన్య సెలయేళ్ళపుర్కి వలన ఆలస్యం అవుతున్నదే గాని, మరేమీ గాదని ఆయనవాడం. ఇటలీరంగంలో నష్టాలను ఈడెన్ ఇలా వివరించాడు ఇటలీరంగంలో నవంబరు 28 వ తేదీవరకు 8212 మంది బ్రిటిషువారు మరణించారు. 9709 మంది గాయపడ్డారు. 3,158 మంది లాపు తెలియలేదు. మొత్తం 16,074 మంది. ఈ మెరికావారు 1603 మంది మరణించారు, 6361 మంది గాయపడ్డారు, 2,685 మంది లాపు తెలియలేదు."

సరి విజయా

చెన్నపురి, డిశంబరు 15:—

ఆంధ్ర మహాసభాధ్యక్షులు పసి విజయాగారు స్వపరివారంతో నిన్న సాయంత్రం కలకత్తా మెయిలులో విజయవాడ వచ్చారు. అక్కడ రెండు, మూడు రోజులు వుండి ప్రకాశం వెళతారు.

చంద్రగిరి తాల్లూకాలో కల్లంగట్ల ఏలము

తిరుపతి, డిశంబరు 14:—

నిన్న జిల్లాలోనూ చంద్రగిరిలో చంద్రగిరి తాలూకాలోని కల్లంగట్ల ఏలము జరిగింది. అధ్యక్షులు నిజేపకాలమునకు ముందుండిన సభలకన్న ఎక్కువ జనులకు చేలం పాలబడెను. సభాధ్యక్షులుగా ఏలము కియబడినది.

ఆర్యవైశ్య మహాసభ

కార్యవర్గం తీర్మానాలు

మద్రాసు, డిశంబరు 14:—

ఆర్యవైశ్యమహాసభ కార్యవర్గ సమావేశం 10 వ తేదీన మహాసభ అధ్యక్షులు శ్రీ కాజా పెద్దసుబ్బరాయశెట్టిగారి అధ్యక్షతను జరిగెను. ఈ సమావేశంలో ఈ క్రింది తీర్మానములు ఆమోదింపబడెను:—

శ్రీ వాసవి కన్యకాచరిత్రమును మహాసభవారి అనుమతిగాని, ఆమోదముగాని లేకనే యెవరైనను పిల్లలకు ప్రయత్నించినయెడల, వారికి ఆర్యవైశ్య లేఖరును ఏవిధమైన చదువును ప్రోత్సాహము కలుగజేయవలదనట్లు ఆర్యవైశ్యులజలను కోరడమైనది.

ముద్రవేయని బట్టలను గవర్నమెంటు వారు పరిపరములాగునపుడు అట్టబట్టలయొక్క విలువను పిక్కిలితమైన ధరలప్రకారము భావించుకు ఇచ్చుటగాని లేక ధరలను బట్టలమీద వేసి ఆ ధరలప్రకారము అమ్ముకుగాని ఆవశ్యకము ధర్మము అని తీర్మానించుటయినది.

యుద్ధనిధికి చందాలు వసూలుచేయుటలో పల్లెటూరువైశ్యులకు పరాభవము కలుగకేయుబడినట్లు "ఇక్కట్ వైశ్య" పత్రికలో ప్రచురింపబడిన వ్యాసమునుగురించి పూర్తి సంగతులు తెప్పించుకొనుటకు తీర్మానింపబడినది.

డాక్టరు కె. వి. స్వామి (మద్రాసు, శ్రీ వాళ్ళం రామలింగేశ్వరరావు (మద్రాసు) గార్లు సంయుక్త కార్యదర్శులుగను, శ్రీ రావుబహదూర్ చుంగూరు సుబ్బయ్యశెట్టిగారు (నెల్లూరు) కేంద్రసభా సభ్యులుగను ఎన్నుకొనబడిరి.

అడ్వైజరు రామమూర్తిగారు

పెద్దాపురం, డిసెంబరు 15:—

శ్రీ కోడి రామమూర్తిగారు అడ్వైజరు భార్యాసమేతంగా నేడుదయం ముప్పవారి పట్టుకర్మాగారమును చూచివచ్చిరి. మునిసిపలు అధ్యక్షులును ముప్పన అంకయ్యగారు ఉపాధ్యక్షులు వీరభద్రుడుగారు వారిని సన్మానించి పూలమాలలు వేసిరి. ప్రస్తుతం ముడిపట్టు తగినంత దొరకుటలేదు. ముప్పన విశ్వనాథంగారు తెలిపిరి ఈ పరిశ్రమ అభివృద్ధిని గూర్చి తమ విచారణ చేయు పరిశ్రమల శాఖ డైరక్టరుని కోరెదనని అడ్వైజరు తెలిపెను.

వారి రాక గౌరవార్థము యిరవై వరకున్న 15000 కాక యింకో 10,000 డిపెన్సు బుణపత్రాలు కొంటామని అంకయ్యగారు ప్రకటించిరి.

తెలుగు - తెనుగు; ఆంధ్ర - అంధ్ర

గుంటూరుసభలో శబ్ద చర్చ

గుంటూరు, డిశంబరు 13:—

ఈరోజు సాయంకాలం హిందూకళాశాలాభవనంలో తెనుగు, తెలుగు, ఆంధ్ర, అంధ్ర, శబ్దాచారణనుగూర్చి ఇష్టాగోష్ఠి సభ జరుపబడెను. ఈ సభకు సమావేశపరచిన శ్రీ తంగిరాల రాధాకృష్ణయ్యగారు, సభను సమావేశపరచుటకు గల కారణములను వివరించుచూ, ప్రజాసామాన్యములో తెలుగు శబ్దము సుబోధకమగుచున్నదనియూ, ఆంధ్ర శబ్దము వాడుకలో లేదనియూ, ఆంధ్ర శబ్దము అచ్చిరావడము లేదనియూ, కావున యీవిషయమై సాంస్కృతిదృష్టితోను చారిత్రికదృష్టితోనూ, చర్చించి సందర్భమును తెలుసుకొనుట అవసరమనియూ చెప్పిరి.

విద్వాన్ శ్రీ గంటి జోగిసోమయాజులుగారు ఆంధ్రశబ్దము సంస్కృతగ్రంథములలో నీచార్థకముగా ఉపయోగింపబడినదనియూ, వారి శాసనములలో మహా గౌరవార్థకముగా వాడబడినదనియూ, తెనుగు, తెలుగు శబ్దములు అతిప్రాచీన చరిత్రనుగూర్చి మరొకసారి ఉపన్యసింతెదమనియూ చెప్పిరి.

శ్రీ మాడభూషి నరసింహాచార్యులుగారు "తెలుగు" శబ్దము ప్రజాబాహుళ్యమునకు వాడుకలోనున్నందున ఆ శబ్దమునే వాడుట యుక్తమనిరి.

శ్రీ పేరిసమర్ల రామచంద్ర రావుగారు, విజయూరి అనంతాచార్యులుగారు, ఇత్యాదులు, సభాధ్యక్షులతో ఏకీభవించిరి.

ఈ విషయమై ఒక మహాసభను సమావేశపరచి, విద్వజ్జనుల అభిప్రాయములను గ్రోడీకరించుటకు నిశ్చయింపబడినది.

బందరులో ఇత్తడి సామానుల దొంగతనం-పోలీసు చర్య

బందరు, డిసెంబరు 14:—

బందరులో చాలాకాలమునుండి ఇత్తడి సామానులు దొంగతనం జరుగుచున్నవి. అట్టి కొంగసొత్తులు కొనుట పెట్టుబడు చుండెనని తెలిసి రాబట్టుటకు పేట పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరుగారు ప్రొబేషనరి సబ్ ఇన్‌స్పెక్టరుగారు పట్టణములో 12 యిండ్లు సోదాచేసి షుమారు 12 బస్తాల యిత్తడి సామానులను స్వాధీనం చేసికొని రాబర్టుపేట స్టేషనుకు తెచ్చిరి. తమ సొత్తులను ప్రజలు గుర్తుపట్టగలరోవలెనని బంకుబ్యాంకు ప్రకటించిరి.

అశోకా అమ్యూజ్‌మెంట్ అండ్ వి
కుర్రలనుదెంబిమెదడునుబల్లగానుంచును
విజయాకెమికల్ మద్రాసు

గొప్ప భారతీయ తాంత్రికయోగి
జ్యోతిష్కుడు, హస్త సాముద్రికుడు
ఆరవజార్జి చక్రవర్తిగారిచే, గొప్పగా ప్రశంసింప బడినవారు

రాజ జ్యోతిషి, జ్యోతిష - శిరోమణి, పండిత రమేశచంద్ర భట్టాచార్య, జ్యోతిషార్ణవ, ఎం. ఆర్. ఎ. ఎస్. (లండన్) అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన వారు, ప్రపంచ ఖ్యాతిగాంచిన అఖిల భారత జ్యోతిష శాస్త్రసంఘ అధ్యక్షులు, ప్రస్తుతం కలకత్తాలో నున్నారు.

జ్యోతిషం ద్వారా భవిష్యత్తును చెప్పుటలో పిరికిగల శక్తి, దుష్టగ్రహాల బలమును రూపుమాపువారి అద్భుత విధానాలు, వ్యవహార చిక్కులలో జయము కలుగునట్లు చేయువారి శక్తి, క్షయ, ఉబ్బసము, మూలవ్యాధి, అతిమూత్రం, ఇంద్రియవ్యాధులు, కష్టతమమైన మానసిక వ్యాధులు, మూర్ఛ, అపస్మారము, తదితర అన్నిరకాల స్త్రీలవ్యాధులు—వంధ్యత్వము, బాధకరమైన ఋతువ్యాధులు వగైరా మొండివ్యాధులను నయము చేయుటలో వారి అమేయప్రభావము, జాగ్రదితమే.

ఇండియాలోని ఎందరో పరిపాలనాధికారులు, హైకోర్టు జడ్జీలు, డివిజన్ల కమీషనర్లు, అడ్వకేటు జనరల్సు, నవాబులు, రాజాలు, మహారాజాలు మున్నగు వారు, ఇంగ్లాండు, అమెరికా, ఆస్ట్రేలియా, ఆఫ్రికా, చైనా, జపాను, మొదలు గాగల దేశాలలో విశ్వవిఖ్యాతులైన మహాపురుషులు, యీ పండితుని అద్భుత కార్యాలకు స్వయంగా ప్రశంసా పత్రములు నొసంగి యున్నారు.

నిరాశచెందిన వారందరు, పండిట్ జీయొక్క జ్యోతిష ప్రభావాన్ని పరీక్షించి చూడవలసినదిగా కోరబడుచున్నారు.

3 అద్భుతమైన తాయిత్తులు (గ్యారంటీ.) గుణంలేనిచో—డబ్బు వాపసు.

ధనద కవచం లేక రోత్సుచైల్డు తాయెత్తు

దీనిని ధరించినవారు కొద్దిశ్రమతో అధికధనాన్ని ఆర్జించగలరు. ఎప్పుడైనా, దేన్నిగురించైనా తలచుకున్నంత మాత్రాన, అది, నిరాలస్యంగా చేకూరుతుంది. లక్ష్మీదేవి వారి యిండ్లలోనే చిరస్థాయిగావుండి, పుత్రసంతానం, సంపద, దీర్ఘాయువు, పేరు ప్రతిష్ఠలు చేకూర్చును. దరిద్రుణ్ణి రాజుగాజేయును. వెల రూ. 7-10. ప్రత్యేకపుది, శీఘ్రప్రయోజనాన్ని కల్గించగల ప్రభావంగలది. రు. 29-11-0.

బగళముఖి కవచం

ఈ కవచ ప్రభావంవల్ల దీనిని ధరించినవారు ఉద్యోగంలో, అభివృద్ధి, అధికారుల ప్రాపకము పొందగలరు. ఇది మీశత్రువులను జయించుటకు తోడ్పడును. అంతేగాక దీనిని ధరించినవారు తమ కోరికలను పొందుదురు. సివిలు, క్రిమినల్ వ్యాజ్యములలో గెల్వగలరు. దీనిప్రభావం అమేయం. అపాయములకు రక్షణ. వెల రూ. 9-2. ప్రత్యేకపుది శీఘ్ర ప్రయోజనాన్ని కలిగించేది రూ. 34-2-0 బాలాజీ సేనును గెలిచిన బాలాజీకుమార్ యీ కవచాన్ని ధరించిరి.

వశీకరణ (మోహినీ) కవచం

దీనిని ధరించినచో అందరు చెప్పుచేతులలో నుందురు. వెల రూ. 11-8. ప్రత్యేకపుది, సత్వర ప్రయోజనకారి. రూ. 34-2-0.

ALL INDIA ASTROLOGICAL & ASTRONOMICAL SOCIETY (Regd.)
(Estd. 1907 A. D)
(The biggest and most reliable Astrological Society with magnificent Library in India and the Far East).
HEAD OFFICE:—105, (A.P.) Grey Street, "Basanta Nivas" Sri Sri Nabagraha and Kali Temple) Calcutta. Phone B. B. 3685.
BRANCH OFFICE:—47, Dharamtola Street, Calcutta, Phone Cal. 5742.
LONDON OFFICE:—7-A, Westway, Raynes Park, London, S. W. 20.
మాకు జాబులు ఇంగ్లీషులో సరిగా హెడ్డాఫీసుకే వ్రాయవలెను.

నూతన జీవితం అనుభవించండి

శాంతి అశోకలో, అందులోని రసాయన వస్తువులతో బాటు, స్త్రీలకు ప్రత్యేకంగా వచ్చే వ్యాధులను పోగొట్టడానికి పూర్వంనుంచీ ఉపయోగింపబడుతూవున్న దేశీయ ఓషధి అశోక కూడా చేరివున్నది. స్త్రీయొక్క ఆరోగ్యాన్నీ, అందాన్నీ అన్యాయంగా బలిగొనే చిన్న వ్యాధులనుంచీ బయట పడడానికి శాంతి అశోక మీకు తోడు పడుతుంది. శాంతి అశోక మీకు మంచి ఆరోగ్యమూ శక్తి యిచ్చి సంపూర్ణ ఆరోగ్యం కలిగి వున్నాననే విశ్వాసం కలిగిస్తుంది.

శాంతిఅశోక
ఉత్తమ గర్భాశయ రోగనివారిణి

శాంతి కుటీరం. తణుకు. ప. గోదావరి
సోల్ ఏజెంట్లు—శ్రీ కృష్ణా జనరల్ స్టోర్స్ తణుకు

SAK. 7 T6

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No, 7 Thambu Chetty Street, G.T. Madras.